www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 2- 8 - 2024

సంపుటి : 20

సంచిక : 323

పేజీలు : 12 + 24

వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## అసెంబ్లీలో బిఆర్ఎస్ ఆందోళన

### మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్



**హైదరాబాద్:** బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఎస్సీ వర్గీక రణపై సిఎం రేవంత్ ప్రకటన చేస్తుండగానే ఈ ఆందోళన కొనసాగించారు. అనంతరం హరీష్ రావు మాట్లాడిన తరవాత వాకౌట్ చేసి వెళ్లి పోయారు. తరవాత స్పీకర్ ఛాంబర్ ఎదుట ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులను మార్షల్స్ బయటకు తీసుకొచ్చారు. మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలు చేశారని.. ఆయన క్షమాపణ చెప్పాల్సిందే నంటూ శాసనసభ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్‌తో పాటు ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, అనిల్ జాదవ్‌లను పోలీస్ వాహనంలో స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో వారు 'సీఎం డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు.



# సాంకేతిక కారణాలతో... అర్హులు జీరో బిల్లుకు దూరం

## మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ప్రజలు

- ఉమ్మడి నల్గొండ జిల్లాలో పథకానికి 8.50 లక్షల మంది దరఖాస్తు...
- 5 లక్షల మంది వరకు మాత్రమే జీరో బిల్లు..



**కోదాడ,ఆగస్టు 01 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరించారు. ఆ తర్వాత విచారణ జరిపి అర్హులైన వారికి జీరో బిల్లు నమోదు చేశారు. పలు సాంకేతిక కారణాలతో అర్హులు సైతం జీరో బిల్లుకు దూరం అవుతున్నారు. దరఖాస్తులు చేసుకొని తమకు జీరో బిల్లు వర్తించలేదంటూ మండల పరిషత్తు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు ఏదో ఒక సమాధానం చెబుతూ సరి చేస్తామంటూ హామీ ఇస్తున్నారు. అమలులో మాత్రం కార్యరూపం దాల్చడం లేదు. గృహజ్యోతి పతకం కింద 200 యూనిట్లు విద్యుత్తు వినియోగించుకున్న వారికి ఉచిత విద్యుత్తుకు అర్హులు. ఎంతోమంది సాంకేతిక కారణాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జీరో బిల్లుకు దూరమవుతున్నారు.. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోగా అధికారులు ఇచ్చిన స్లిప్పులను మండల పరిషత్ కార్యాలయాలకు తీసుకెళ్లి అధికారులకు చూపించి సవరించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ పథకానికి 8.50 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. ప్రస్తుతము ఐదు లక్షల మంది వరకు మాత్రమే జీరో బిల్లును పొందుతున్నారు. మిగిలినవారు సాంకేతిక కారణాలతో జీరో బిల్లు పొందలేకపోతున్నారు. గృహ జ్యోతి పథకానికి నల్లగొండ జిల్లాలో 3,79,602 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో 2,75,272 దరఖాస్తులు వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,09,919 దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో 70 శాతం మేరకు జీరో బిల్లు పొందుతుండగా మిగిలినవారు అసంతృప్తి చెందుతున్నారు. అర్హత ఉండి కూడా పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక లోపాలను సవరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అవకాశం ఉండి జీరో బిల్లు పొందలేనివారు నిరాశ చెందుతున్నారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపి సాంకేతిక లోపాలను సవరించాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు. అదేవిధంగా గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పథకం వర్తింపుకు ఎదురు చూస్తున్నారు.

**ఇండ్ల కోసం సైతం ఎదురుచూపులు...**

ఆరు గ్యారంటీలలో భాగంగా గృహలక్ష్మి పథకం కూడా ఒకటి. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయిస్తామని ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. గృహలక్ష్మి పతకం కింద ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షల, ఇంటి స్థలం లేని వారికి ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రభుత్వము హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో సంవత్సరానికి 42వేల ఇళ్లను నిర్మిస్తామన్నారు. గృహలక్ష్మి పథకం కింద నల్లగొండ జిల్లాలో 4,42,101, సూర్యాపేట జిల్లాలో 3,16,885, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,06,555 దరఖాస్తులు వచ్చాయి. అధికారులు దరఖాస్తులన్నిటిని ఆన్లైన్ చేశారు. త్వరలో ప్రక్రియను ప్రారంభించనున్నారు. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పడకల గదులు ఇల్లు 16,254 మంజూరు కాగా నేటికి 6,391 పూర్తయ్యాయి. ఇప్పటివరకు 900 మంది లబ్ధిదారులకు మాత్రమే రెండు పడకల గదులు కేటాయించారు. మిగిలినవారు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఈ పథకానికి ప్రభుత్వము బడ్జెట్లో నిధులను కేటాయించిన నేపథ్యంలో గృహలక్ష్మిని వెంటనే అమలు చేయాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు.

**అద్దె భవనాల్లో కొనసాగుతున్న గ్రామ పంచాయతీలు..**

గత ప్రభుత్వము 500 జనాభా కలిగిన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన సంగతి తెలిసిందే. నేటికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నో గ్రామ పంచాయతీలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. పక్క భవనాలు లేక అసౌకర్యాల నడుమ గ్రామపంచాయతీ కార్యాలయాలను నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉండగా 336 గ్రామ పంచాయతీలు అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామ పంచాయతీల గాను 201 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉండంగా 108 గ్రామపంచాయతీలు అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. వీటన్నిటికీ పక్కా భవనాలు నిర్వహిస్తే ఇబ్బందులు తొలగనున్నాయి. అక్టోబర్ మాసంలో గ్రామపంచాయతీల ఎన్నికలు నిర్వహించనున్నందున కొత్త సర్పంచులు కొలువుదీరేలోపు అద్దె భవనాల్లో నిరర్వహిస్తున్న గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించాలని పలువురు మాజీ సర్పంచులు కోరుతున్నారు. అద్దె భవనాల్లో గ్రామ పంచాయతీల కార్యాలయాలను నిర్వహిస్తుండడంతో అద్దెలు చెల్లించడంలో ప్రభుత్వంపై భారం పడుతుంది. ప్రభుత్వము ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను సమర్ధవంతంగా అమలు చేసి అర్హులందరికీ న్యాయం జరిగేలా చూడాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.





HDB FINANCIAL SERVICES

### హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.

బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మీరు, దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ చట్టపరమైన చర్యలను ప్రారంభించినదని తెలియజేస్తూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసును రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా రుణగ్రహీతలైన మీకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన చెల్లించవలసిన రుణ బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో కంపెనీకి రావలసిన వడ్డీ మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం రాబట్టుకొనుటకు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద తమకు గల పూర్తి హక్కులు వినియోగించుకొని క్రింద తెలిపిన సెక్యూరిటీలపై తగు విధముగా వ్యవహరించుటకు మీ పై ముందుకుసాగెదము. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని ప్రత్యేకంగా తెలియజేయాలసిన అవసరం లేదు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేదీ/ డిమాండ్ నోటీసు తేదీ | తేది నాటికి రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | **1) సాయి కేక్స్ అండ్ బేక్స్,** ఇం.నెం. 5-4, హరిదీప్ కాంప్లెక్ ప్రక్కన, ప్రకాశం బజార్, నల్గొండ-508001, తెలంగాణ మరియు ఫ్లాట్ షాపు నెం. 2, గ్రౌండ్ ఫ్లోర్ నెం. 6-4-187/1(కొత్తది), 6-4-187 (పాతది), డోర్ నెం. 6-4-188 మరియు 6-4-136 వద్ద హైదరాబాద్ రోడ్, నల్గొండ మరియు డోర్ నెం. 6-2-1251, సర్వే నెం. 1504, ఫ్లాట్ నెం. 19, న్యూ విటి కాలనీ, నల్గొండ-508001. **2) అశోక్ రాచమాల,** ఇం.నెం. 6-2-1251, న్యూ విటి కాలనీ, హైదరాబాద్ రోడ్, నల్గొండ-508001, తెలంగాణ. **3) ఓరుగంటి నిహారిక,** ఇం.నెం. 6-2-1251, న్యూ విటి కాలనీ, హైదరాబాద్ రోడ్, నల్గొండ-508001, తెలంగాణ. | రుణ ఖాతా నెంలు. 2561550/ 11548849 / 16667011 | ఎన్‌పిఎ తేదీ: 03.03.2024 డిమాండ్ నోటీసు తేదీ: 31.07.2024 | తేదీ: 30.07.2024 నాటికి రూ. 39,35,959.33 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥ కలుపుకొని |

**సెక్యూరిటీల యొక్క షెడ్యూల్-1:** నల్గొండ టౌన్, న్యూ వి.టి కాలనీ వద్ద సర్వే నెం. 1504లో 300.0 చ॥గ॥లు = 250.83 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 19లో నిర్మించబడిన నివాస గృహము మున్సిపల్ డోర్ నెం. 6-2-1251 గల యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 40'0' అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 18, **తూర్పు:** 33'0" అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 20'0" అడుగుల వెడల్పు రోడ్డు.

తేది: 02.08.2024, ప్రదేశం: నల్గొండ. సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

### హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.

బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మీరు, దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ చట్టపరమైన చర్యలను ప్రారంభించినదని తెలియజేస్తూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసును రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా రుణగ్రహీతలైన మీకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన చెల్లించవలసిన రుణ బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో కంపెనీకి రావలసిన వడ్డీ మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం రాబట్టుకొనుటకు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద తమకు గల పూర్తి హక్కులు వినియోగించుకొని క్రింద తెలిపిన సెక్యూరిటీలపై తగు విధముగా వ్యవహరించుటకు మీ పై ముందుకుసాగెదము. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని ప్రత్యేకంగా తెలియజేయాలసిన అవసరం లేదు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేదీ/ డిమాండ్ నోటీసు తేదీ | తేది నాటికి రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | **1) శ్రీ యాదవ్ మరియు యాదవ్,** ఇం.నెం. 13-3-1050/19/20, కెఎస్ నగర్, జియాగూడ, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రక్కన, హైదరాబాద్-500002, తెలంగాణ మరియు ఇం.నెం. 21-4-1071, 160 చ॥గ॥లు, గ్రౌండ్, మొదటి, 2వ, 3వ & పెంట్ హౌస్‌తో కూడినది, చార్‌మహల్, పెట్లాబుర్జ్, హైదరాబాద్-500066. **2) మన్న హరీశ్ యాదవ్,** ఇం.నెం. 21-4-1071, పెట్లాబుర్జ్, చార్మినార్, పోచమ్మ గుడి దగ్గర, హైదరాబాద్-500002, తెలంగాణ. **3) మన్న పద్మ యాదవ్,** ఇం.నెం. 21-4-1071, పెట్లాబుర్జ్, చార్మినార్, పోచమ్మ గుడి దగ్గర, హైదరాబాద్-500002, తెలంగాణ. **4) మన్న అశోక్ యాదవ్,** ఇం.నెం. 21-4-1071, పెట్లాబుర్జ్, చార్మినార్, పోచమ్మ గుడి దగ్గర, హైదరాబాద్-500002, తెలంగాణ. **5) మన్న రోహన్ యాదవ్,** ఇం.నెం. 21-4-1071, పెట్లాబుర్జ్, చార్మినార్, పోచమ్మ గుడి దగ్గర, హైదరాబాద్-500002, తెలంగాణ. | రుణ ఖాతా నెం. 22177079 & 10078280 | ఎన్‌పిఎ తేదీ: 04.05.2024 డిమాండ్ నోటీసు తేదీ: 15.07.2024 | తేదీ: 15.07.2024 నాటికి రూ. 93,89,338.01 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥ కలుపుకొని |

**సెక్యూరిటీల యొక్క షెడ్యూల్-1:** తెలంగాణ, హైదరాబాద్, పెట్లాబుర్జ్, చార్‌మహల్ వద్ద మొత్తం 304.00 చ॥గ॥ల నుండి 160.00 చ॥గ॥లు దానికి సమానమైన 133.77 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, 2వ అంతస్తు, మూడవ అంతస్తు మరియు పెంట్‌హౌస్‌లు కలిగిన మున్సిపల్ ఇం.నెం. 21-4-1071 గల యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** లేన్, **దక్షిణం:** నెం. 21-4-1069 మరియు 1070 కలిగిన పొరుగువారి గృహము, **తూర్పు:** మున్సిపల్ నెం. 21-4-1065 నుండి 1068 వరకు మొదటి పార్టీకి కేటాయించిన ఆస్తి, పడమర: రోడ్డు.

తేది: 02.08.2024, ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్


## కారేపల్లిలో సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### తహసిల్దార్‌కు వినతి పత్రం అందించిన సిపిఐ ఎంఎల్ నేతలు




**కారేపల్లి, ఆగస్టు 01 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ గురువారం కారేపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, ఆసరా పింఛన్లు, అర్హులైన వారికి రేషన్ కార్డులు అందజేయాలని డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని మండల తాహసిల్దార్ సంపత్ కుమార్ కు అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. తమ సమస్యలను పై స్థాయి అధికారులకు తెలియపరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు

### వెంకట్యా తండాలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**కారేపల్లి ఆగస్టు 01 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండా గ్రామంలో ఉన్న గిద్దవారిగూడెం టు అంగన్వాడీ కేంద్రాలలో గురువారం వైద్యాధికారులు, అంగన్వాడి టీచర్ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ.. అంగ న్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల తల్లులకు తల్లిపాల వలన పిల్లలకు కలిగే ప్రయో జనాలను గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా తల్లులు, మహిళలు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు హిమబిందు, అంగన్వాడీ టీచర్లు జర్పుల శాంతి, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు రాధా, లక్ష్మి,తల్లులు స్వాతి, గాయత్రి, ప్రియాంక, లావణ్య, దేవి, సునీత, సైదమ్మ, రాణి గ్రామస్తులు పాల్గొన్నారు..

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

### ఎంహెచ్‌డి కరీంనగర్ జిల్లా యువసేన అధ్యక్షుడు



**జమ్మికుంట, ఆగస్టు 1(నినాదం న్యూస్)** ఎన్నో సంవత్సరాలుగా దళితులు కలలు కన్నా ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రత్మక తీర్పును స్వాగతిస్తున్నామని ఎమ్ హెచ్ డి కరీంనగర్ జిల్లా యువసేన అధ్యక్షుడు ఎర్ర వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటానికి ప్రతిఫలం ఈ వర్గీకరణ అని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి మద్దతు ప్రకటించారని కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు వర్గీకరణ విషయంలో మాయ మాటలు చెప్పాయే తప్ప వర్గీకరణ చేయలేదని ఆయన అన్నారు. బిజెపితోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని భారత ప్రధాని నరేంద్ర మోడీ చరిత్రత్మక నిర్ణయాలలో రామ మందిరం కాశ్మీర్ సమస్య ఆర్టికల్ 370 రద్దు తో పాటు ఎస్సీ వర్గీకరణ కూడా ఒకటని ఆయన అన్నారు. ఈ ఘనత మొత్తం బిజెపి ప్రభుత్వానికి చెందుతుందని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణకు అలుపెరుగని పోరాటం చేసిన దళిత జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెంకటేష్ తెలిపారు.

## కాటారంలో విస్తరిస్తున్న గుడుంబా రక్కసి

### యదేచ్ఛగా విక్రయాలు నిర్వాహకులకు ఎక్సైజ్ అధికారుల అండదండలు..?



**కాటారం ఆగస్టు 01 నినాదం న్యూస్ :** అనగనగా ఒక ఊరిలో గుడుంబా అనే రక్కసి ఉంది. ఆ రక్కసిని ఓ పిల్లాడు గుడుంబా నువ్వు ఏమి చేస్తావని అడిగాడు. అందుకు ఆ గుడుంబా సమాధానం చెబుతూ... నేను పచ్చని కుటుంబంలో చిచ్చు పెడతానని... నిండు జీవితాన్ని సర్వనాశనం చేస్తానని... కుటుంబ సభ్యుల మధ్య గొడవలు శృష్టిస్తానని... మనిషి ప్రాణాన్ని నిర్దాక్షిణ్యంగా తీస్తానని చెప్పడం మొదలుపెట్టింది. ఎందుకు ఇలా చేస్తున్నావని ఆ పిల్లాడు అడిగితే... అందుకు గుడుంబా రక్కసి నా తప్పేముంది... ప్రభుత్వం నన్ను నిషేదించినప్పటికీ... కొంతమంది అక్రమ దారులు బహిరంగంగా నన్ను విక్రయిస్తున్నారని... దీన్ని నివారించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారంటు... ఆ గుడుంబా రక్కసి వికటట్టాహనంతో సమాధానం ఈ ఇవ్వడంతో ఆ పిల్లాడు చేసేదేమిలేక అక్కడినుంచి వెళ్ళిపోయాడు. అయితే ఈ కథలో సారాంశం... అక్రమదారుల అవినీతికి, అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు మృత్యు ఒడిలోకి చేరుకుంటున్నారనేది నిజం. అంతేగాకుండా ఈ రక్కసి చేతిలో ఎన్నో పచ్చని కుటుంబాలు నలిగిపోయాయి... నలిగిపోతున్నాయనేది జగమెరిగిన సత్యం...! కాటారం మండలంలో గుడుంబా రక్కసి దారళంగా విస్తరిస్తోంది. ఈ రక్కసి చేతిలో పడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి... పడుతూనే ఉన్నాయి. కాని అధికారులు మాత్రం నిర్లక్ష్యపు మత్తును వీడనాడటం లేదు. వచ్చని కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న ఈ గుడుంబా రక్కసిని అంతమొందించాలని ప్రజలు విన్నవించినప్పటికి అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తు ఉండటం గమనార్హం. అధికారుల నిర్లక్ష్యానికి ఎన్నో కుటుంబాలు వీదిన పడి... కాకవికలమౌతున్నాయి. ఎన్నో కుటుంబాల్లో ఈ గుడుంబా విషాదాన్ని నింపిన సంఘటనలు సైతం ఉన్నాయి. కాటారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో యధేచ్చగా గుడుంబా బట్టీలను చాటుమాటున నిర్వహిస్తున్నారు. ఎన్నో రకాల కెమికల్స్ కుళ్లిన పదార్ధాలతో తయారైన గుడుంబాను తయారు చేస్తున్నారు చాటుమాటున యదేచ్ఛగా పలు ప్రాంతాలకు తరలిస్తూ విక్రయిస్తున్నారు. ప్రతినిత్యం జరిగే ఈ బాగోతాన్ని మాత్రం ఏనాడు ఏ అధికారి పట్టుకోలేదు. పట్టుకున్న నామ మాత్రం చర్యలు మరి అధికారులకు ఈ బాగోతం తెలియదా అంటే... గుడుంబాలో కాలేసినట్లే... అయితే ఈ బాగోతానికి దూరంగా ఉండటానికి అధికారులు అమ్యామ్యాలను వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల ధనదాహానికి... అక్రమార్కుల అక్రమార్జనకు ప్రజలను పెట్టుబడులుగా చేస్తూ... వారి జీవితాలను గుళ్ళ చేస్తున్నారు. అందరి అండదండలతో బహిరంగ మార్కెటుకు ఈ గుడుంబాను తీసుకువచ్చి బహిరంగంగా విక్రయిస్తున్నారు. కాటారం మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కిరాణషాపు ముసుగులో నడుస్తున్న దుకాణాలల్లో, కొందరి ఇండ్లల్లో ఇలా చెబుతూ పోతే... ప్రతి ఏరియా. ప్రతి గ్రామాల్లో ఈ భూతం దారళంగా విస్తరించి ఉంది. ఈ గుడుంబాతో ఎన్నో కుటుంబాలు చిందరవందరగా మారాయి. ఈ కేంద్రాల నిర్వాహకులపై నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్న అధికారులు, మళ్ళీ యాదావిధిగానే ఈ గుడుంబా అమ్మకం కొనసాగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తమ ధనదాహానికి అడ్డుకట్ట వేసి గుడుంబా మాఫియాకు అడ్డుకట్ట వేయాలని, అదేవిధంగా సామాజిక సంఘాలు, ప్రజలు ఈ గుడుంబా రక్కసిపై సమరం చేసి... గుడుంబా రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని ప్రజానీకం కోరుతున్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకి వినతి పత్రం అందజేత
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయకుమార్, సుంక మహేష్



**సుల్తానాబాద్, ఆగస్ట్ 01 (నినాదం న్యూస్):** ప్రైవేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని, జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు అం దించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్యూ జె ఎఫ్ ) జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు పోగుల విజయ్ కుమార్,సుంక మహేష్ లు అన్నారు.గురువారం తెలంగాణ వర్కింగ్ జ ర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్యూ జె ఎఫ్ )జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వేరు వేరుగా వినతి పత్రాలు అందించారు.ఈ సందర్భంగా టి డబ్యూ జే ఎఫ్ జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు మా ట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నారని అన్నారు.వచ్చీరాని జీతాలతో జీవితాన్ని నెట్టు కొచ్చే పరిస్థితుల్లో పిల్లల ఫీజులు, పుస్తకాలు, బట్టలు, ఆరోగ్య, సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ కిరాయిలు కట్టలేక సమస్యలు మరింత భారం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వా నికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టు లను ఆదుకోవాలన్నారు.ప్రైవేటు విద్యాసంస్థ లలో ఫీజు రాయితీ అందించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు.జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు అందించి అన్ని కార్పొరేట్ ఆసు పత్రుల్లో పనిచేసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా నాయకులు ఫణి సుదర్శన్ ,మారం తిరుపతిరెడ్డి, షాబీర్ పాషా, సబ్బు సతీష్, చంద్రమౌళి లు పాల్గొన్నారు.

## 30 ఏండ్ల పోరాటం సాకారమైన వేళ

- వర్గీకరణతో ఉప కులాలకు రిజర్వేషన్ ఫలాలు
- మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**భీమదేవరపల్లి ఆగస్టు 01(నినాదం న్యూస్):** 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించిందని, ఎస్సీ వర్గీకరణతో అన్ని ఉప కులాలకు రిజర్వేషన్ ఫలాలు జనాభా ప్రాతిపదికన అందుతాయని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుదీర్ఘమైన పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేసిందని అన్నారు. మాదిగ ఉపకులాలైన 59 కులాలకు ఎస్సీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అంది, అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కండె సుధాకర్, నక్క సునీల్, పార్నందుల సురేష్, అంబాల చక్రపాణి, పచ్చునూరి కరుణాకర్, తాళ్లపల్లి అశోక్, తాళ్లపల్లి ఆశీర్వాదం, అయ్యప్ప, స్వామి, మహేందర్, కొమ్ముల రవీందర్, తాడూరి చిరంజీవి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిరసనలు



**వెల్గటూర్,ఆగస్ట్01(నినాదం న్యూస్):** తెలంగాణ శాసన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి,మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని, భేషరతుగా క్షమాపణలు చెప్పాలని మండల తెరాస శ్రేణులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాక్యలను ఖండిస్తూ.. కేటీఆర్ ఆదేశాల మేరకు తెరాస శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా సిఎం దిష్టి బొమ్మ దహనం, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఎండపల్లి, వెల్గటూర్ మండల కేంద్రాల్లో తెరాస పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్,రాం చందర్ గౌడ్ ల ఆద్వర్యంలో ఆందోళన,నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వెల్గటూర్ అంబేద్కర్ కూడలి వద్ద,ఎండ పల్లిలో రాష్ట్ర రహదారిపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.సిఎం దిష్టి బొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ప్రజా వ్యతిరేఖ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని సింహాచలం జగన్,రాం చందర్ గౌడ్ విమర్శించారు. కార్యక్రమంలో తెరాస నాయకులు గాజుల మల్లేశం,మూగల సత్యం, కునమల్ల లింగన్న,కుమార్,బిడారి తిరుపతి,పోడేటి రవి, అనుమల్ల తిరుపతి,ఎమ్ డి రియాజ్,బందెల నర్సయ్య, భానేష్, అంజి, మారం జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE,MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA.**

OS No.719 of 2024

**Between:**
Sri NagulapallyKrishnama Chary and others. ...Plaintiffs

**AND**

(1) The Tahasildar, Malkajgiri mandal, Medchal-Malkajgiri District..
(2) All Concerned. ....Defendants

**NOTICE**

Please take notice that the above said suit is filed by the plaintiffs to declare them as legal heirs of Late Nagula pally Venkaiahand same is posted on 12-08-2024. If any person is having any objection or right, they can make appearance, either by a person orpleader, failing which Hon'ble court shall proceed further as per law.

**"BY COURT ORDER"**

Lingamsetty Subba Rao
Advocate

Malkajgiri,
Hyderabad 500 047
Mobile No:9866979845
Res.phone:91-40 3570 2505

**IN THE COURT OF THE HONBLE Ist ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT COURT, AT MALKAJGIRI**

O .S .No. 746 OF 2024

**Between:**
1. Palancha Sudha Madhuri
2. Palancha Sushma
3. Palancha Nithin Kumar
...Plaintiffs

**AND**

1.The Tahsildar, Malkajgiri Mandal , Malkajgiri, Medchal Malkajgiri District

2. All Concerned ...Defendants

**NOTICE**

Please take notice that the Plaintiff herein had filed the above suit seeking declaration to declare them as the legal heirs of Late Palancha Bala Praveen which is posted to 19.08.2024 by the Hon'ble Ist ADDL JUNIOR CIVIL JUDGE Court to receive the objections of persons opposing. If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble Court on 19.08.2024 at 10:30 a.m. either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence this NOTICE.

**(BY ORDER OF THE COURT)**
Sd/- G.JALAJA.
Advocate,
Medchal-Malkajgiri Dist.

WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఆగస్టు 02, 2024 | సంపుటి - 20 | సంచిక 323 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ముచ్చర్లలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ

### యువతకు నైపుణ్య శిక్షణ కల్పించే లక్ష్యం

### పలు కంపెనీల అవసరాల మేరకు శిక్షణ

### బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం

**హైదరాబాద్,ఆగస్ట్1(నినాదం):**

తెలంగాణలో అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా స్కిల్ డెవలప్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నైపుణ్యం కలిగిన వారిగా తయారు చేసి, ప్రపంచంతో పోటీపడేలా చేయడమే దీని ఉద్దేశ్యమని అన్నారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటుతో ఎందరికో స్కిల్స్ నేర్చుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. బీజేపీ, ఎంఐఎం సభ్యులు మంచి సలహాలు ఇచ్చారంటూ.. విపక్షాలు సూచించిన సలహాలను స్వీకరించి మార్పులు చేస్తామన్నారు. 10లో..

# ఒక్కో డాక్యుమెంటు లక్షతో కమిట్మెంటు

## ఆ సబ్ రిజిష్ట్రారుకు నో రూల్స్

### నిబంధనలకు భిన్నంగా వందల రిజిస్ట్రేషన్లు

### రామగుండం కార్యాలయంలో కోట్ల చేతి వాటం

### జిల్లా నుండి రాష్ట్ర కేంద్రంవరకు వాటాలట !









పెద్దపల్లి జిల్లా రామగుండం సబ్ రిజిష్ట్రారు కార్యాలయ బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. అవకాశాలనేకమున్నా, భవనం దొరకలేదనే సాకు చూపుతూ కార్యాలయాన్ని జిల్లాకేంద్రంలోనే కొనసాగించటానికి గల అసలు మర్మం బయటపడింది. ప్రభుత్వ నిబంధనల్ని పక్కాగా అనుసరించాల్సిన ప్రభుత్వ ఉద్యోగే పైసలకోసం వాటిని పాతరేసింది.చేయరాని,చేయకూడని పనులన్నీ చేసి పనిచేస్తున్న శాఖ పరువుతీసింది. అవినీతి,అక్రమాలకు కార్యాలయాన్ని అడ్డాగా మార్చింది. ఇంతటి ఘనకార్యానికి పూనుకున్న ఆ అధికారి ఎవరు ? ఆ కార్యాలయమేది ? అక్కడ జరిగిన తతంగమేంటనే విశ్లేషనలో భాగంగా అనేక ఆధారాలు నినాదం సేకరించింది.





**పెద్దపల్లి రూరల్, ఆగస్టు 01(నినాదం):**

జిల్లాలోనే అతిపెద్ద వాణిజ్యకేంద్రమైన రామగుండం కు పాలనా సౌలభ్యతకోసం గత ప్రభుత్వం సబ్ రిజిష్ట్రారు కార్యాలయాన్ని మంజూరుచేసింది. కారణాలేవోగాని మంజూరైన ఆ కార్యాలయాన్ని సైతం జిల్లా కేంద్రంలో అప్పటికే ఉన్న భవనంలో ఏర్పాటుచేసుకున్నారు.అలా గత 15 నెలలుగా కొనసాగుతున్న రామగుండం కార్యాలయంలో అనేక అవినీతి, అక్రమాలు అధికారికంగా కొనసాగుతున్నాయి.

**సబ్ రిజిష్ట్రార్ పొంతనలేని సమాధానం..**

పై తతంగంపై తగిన ఆధారాలతో నినాదం ప్రతినిధి వివరణకోరగా, ఎలాజరిగిందీ తనకేమీ తెలియదని సదరు అధికారి పొంతనలేని సమాధానమివ్వటం పలు అనుమానాలకు తావిస్తోంది.

**జంకుతున్న కొత్త అధికారి ?**

పై ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు అధికారి పక్క జిల్లాకు బదిలీ అవుతునట్లు తెలిసింది. కాగా రామగుండంకు రానున్న నూతన అధికారి విధుల్లో చేరేందుకు జంకుతున్నట్లు తెలిసింది. కొల్లోపకొల్లలుగా అక్కడ జరిగిన అవినీతి తనకెక్కడ అంటుకుంటుందోనని భయంతో నామమాత్రంగా బాధ్యతలు స్వీకరించి లాంగ్ లీవ్ లో వెళ్లనున్నట్లు సమాచారం.

**రిజిస్ట్రేషన్లలో నో రూల్స్..**

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు నాలా కన్వర్షన్ ఉంటేనే చేయాలి,అదేవిధంగా ఎకరాలు,గుంటల రూపంలో ఉన్న స్థలాలను సదరు విస్తీర్ణానికి సంబంధించి 257/2020 జీవో ప్రకారం ఒకే డాక్యుమెంటు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. సదరు జీవోకు భిన్నంగా నాలా కన్వర్షన్స్ లేకపోయినా వందలాది డాక్యుమెంట్లు చేసారు. అదేవిధంగా గుంటల రూపంలో ఉన్న భూమిని చదరపుగజాలుగా మార్చి ఇష్టానుసారం అనేక డాక్యుమెంట్లు చేసారు. ఇందుకుగాను ఒక్కో డాక్యుమెంటుకు రూ లక్ష పుచ్చుకున్నట్లు అనేక ఆరోపణలున్నాయి. పై విధంగా వందల డాక్యుమెంట్లు చేసినట్లు తెలిసింది.

**ఇంతటి సంచలనంగా మారిన రామగుండం సబ్ రిజిష్ట్రారు బాగోతంపై మరిన్ని కథనాలు నినాదం తరువాతి సంచికలో...**

## కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు

### విడివిడిగా రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు

- ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ
- ఎమ్మెల్సీలుగా కోదండరామ్,అమిర్‌ఖాన్ల పేర్లు సిఫార్సు
- జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ
- ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం
- నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల జాగా..ఉద్యోగాలు
- జంటజలాశయాలకు మల్లన్న సాగర్ నుంచి నీటి తరలింపు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



**హైదరాబాద్,ఆగస్ట్1(నినాదం):**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కొత్త రేషన్ కార్డుల జారీ విధివిధానాల రూపకల్పనకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు విడిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రులు సీతక్క,శ్రీధర్‌బాబు, పొన్నం తరువాయి10లో..

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం

### ఉపకులాల వర్గీరణను సమర్థించిన ధర్మాసనం



### రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని వెల్లడి

### ఏడుగురు సభ్యుల సిజెఐ ధర్మాసనం సంచలన తీర్పు

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెల్లడిరచింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకే అధికారం ఉందని, వారికే అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం తన తీర్పులో చెప్పింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టులో 3 రోజుల పాటు విచారణ జరిగింది. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది.

**న్యూఢిల్లీ, ఆగస్ట్1(నినాదం):**

సుదీర్ఘ వాదనల తర్వాత ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు.. తాజాగా నిర్ణయాన్ని వెల్లడిరచింది.. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడిరచింది.. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన ఉప కులాలకు లబ్ది చేకూరుతుందని అభిప్రాయపడిరది. వర్గీకరణతో సమానత్వానికి భంగం వాటిల్లదని.. జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుకు భంగం వాటిల్లదు.. వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదు .. ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమిలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని.. జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. తరువాయి10లో..

## స్కిల్ వర్సిటీ ద్వారా 2లక్షల ఉద్యోగాలు భర్తీ

### అసెంబ్లీలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లు

### ఉద్దేశ్యాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్:**

అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. స్కిల్ వర్సిటీ ద్వారా రాబోయే రోజుల్లో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. శాసనసభలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లును మంత్రి ప్రవేశపెట్టారు. 10లో..

## మహిళలను అవమానించిన సిఎం రేవంత్

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

### క్షమాపణలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్



**హైదరాబాద్:** తెలంగాణ శాసనసభలో మహిళా నేతల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలు గాను వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. 10లో..

## ఎస్సీ వర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నాం

### ఉద్యోగ నియామకాల్లో వర్గీకరణ అమలు

### అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన



**హైదరాబాద్,ఆగస్ట్1(నినాదం):**

ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం తీర్పును సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. మాదిగ, మాదిగ ఉపకులాల యువకులు 27 ఏళ్లుగా పోరాటం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో శాసనసభలో సీఎం కీలక ప్రకటన చేశారు. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణను అమలు చేసేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకుని వస్తామని అన్నారు. వర్గీకరణ కోసం గతంలో ఇదే శాసనసభలో వాయిదా తీర్మానం ఇచ్చాం. తరువాయి10లో..

నినాదం

## సంపాదకీయం

# ఎస్సీ వర్గీకరణ పోరాటానికి విజయం !

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా..అణగారిన వర్గాలకు న్యాయం జరగడం లేదు. రిజర్వేషన్ల ఫలాలు కొందరికే దక్కుతున్నాయి. కొందరే వీటి ద్వారా లబ్ది పొందుతున్నారు. వారే ఎస్సీ,ఎస్సీ నేతలుగా చలామణి అవుతున్నారు. ఆర్థికంగా బల పడిన వారు సైతం ఇంకా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పొందుతున్నారు. ప్రధానంగా ఎస్టీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటాలు సాగిస్తున్నారు. మందకృష్ణ మాదిగా ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటం జరిగినా.. న్యాయం జరగలేదు. ఈ ఉద్యమంలో ఎందరో అసువులు బాసారు. ఎట్టకేలకు సుప్రీం ధర్మాసనం ఈ సమస్యకు న్యాయమైన తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా రాష్ట్రాలు ఉపకులాలకు అనుగుణంగా రిజర్వేషన్ల ప్రక్రియను అంటే..వర్గీకరణను నిర్వచించుకునే అవకాశం, స్వేచ్ఛను ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టీకరించింది. సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెల్లడిరచింది. గురువారం నాడు వర్గీకరణపై సుదీర్ఘ విచారణ జరిపిన ఏడుగురు సభ్యుల ధర్మాసనం.. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సమర్థనీయమని స్పష్టం చేసింది. కాగా.. ఈ వర్గీకరణ ను మెజారిటీ సభ్యులు సమర్థించగా.. జస్టిస్ బేలా త్రివేది మాత్రం వ్యతిరేకించారు. అయితే ఈ తీర్పుతో ప్రభుత్వాలు మేల్కొనాలి. ఇంతకాలం అన్ని వర్గాలకు న్యాయం జరరగడం లేదని తీర్పుతో గుర్తించాలి. నిజానికి దేశంలో రిజర్వేషన్లు కొన్ని కుటుంబాలకే పరిమితం అయ్యాయి. ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రధానంగా చర్చించాలి. ఓ రకంగా చెప్పాలంటే.. స్వాతంత్ర్యానంతరం బడుగు, బలహీనవర్గాలను, నిమ్నజాతులను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో తీసుకుని వచ్చిన రిజర్వేషన్లు పాక్షిక విజయం మాత్రమే సాధించాయి. దళితులు ఆదివాసీలు ఇంకా సమాజంలో దూరంగానే ఉండే పరిస్థితులు ఉన్నాయి. వారిని సమాజంలో భాగం చేసే కార్యక్రమాల అమల్లో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే దీనికి కారణం. రిజర్వేషన్ల లక్ష్యం నెరవేర లేదనడానికి ఆర్థికంగా వెనకబడిన అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం రావడమే. దేశంలో ప్రతి ఒక్కరూ సగర్వంగా బతకగలిగేలా దేశాన్ని ముందుకు తీసుకుని పోవడంలో ప్రభుత్వాలు విఫలం అవుతూ వచ్చాయి. రిజర్వేషన్లు పొందుతున్న కుటుంబాలు అదేపనిగా లబ్దిపొందుతున్నాయి. రిజర్వేషన్లు అందని వారు అలాగే వెనకబాటులో ఉన్నారు. నిజానికి చట్టసభలనే తీసుకుంటే రిజర్వేషన్లను పొందుతున్న వారు జీవితాంతం వాటి ద్వారా లబ్దిపొందుతున్నారు. వారే సర్పంచ్ నుంచి ఎంపిల వరకు ఎన్నికవుతున్నారు. కొన్ని కుటుంబాల వారికే రిజర్వేషన్ పదవులు దక్కుతున్నాయి. దీనిపై ఎక్కడా చర్చ జరగడం లేదు. దీనిపై సమీక్ష జరగడం లేదు. ఒకే కుటుంబం జీవితాంతం రిజర్వేషన్ల లబ్ది పొందుతూ పోతే కోట్లాదిమంది ఉన్న ఈ దేశంలో అందరికీ రిజర్వేషన్ల ఫలాలు ఎలా అందుతాయో పాలకులు గమనించడం లేదు. దేశంలో గౌరవంగా బతకడానికి అవకాశాలు కల్పించకపోవడం వల్ల రిజర్వేషన్లతో పైపూత పూసే యత్నం చేస్తున్నారు. ఈ దశలో రిజర్వేషన్లపై సమగ్ర చర్చ జరగాలి. ఎస్సీ ,ఎస్టీల్లో రిజర్వేషన్లు అందరికీ న్యాయంగా దక్కాలి. ముఖ్యంగా చట్టసభల్లో రిజ్వేషన్లు కొన్ని కుటుంబాలే ఎగురేసుకు పోతున్నాయి. ఇందులో అందరికీ న్యాయం దక్కాలి. దేశంలోని ఎస్సీ,ఎస్టీలు అందరికీ ఈ ఫలాలు దక్కాలనే అవసరాన్ని గుర్తించి అమలు చేసేలా సమగ్ర విధానం రావాలి. కొన్నికుటుంబాలే రాజకీయలబ్ది పొందే యత్నాలను అడ్డుకునేలా చేయాలి. నిజానికి మన విధానాలు లోపభూయిష్టంగా ఉన్నాయి. అవి సక్రమంగా అమలయివుంటే రిజర్వేషన్లప చర్చ చేసే అవసరం రాదు. కుల, మతాలతో నిమిత్తం లేకుండా ప్రతి పేదవ్యక్తి హుందాగా జీవించేలా చూడటమే ప్రభుత్వాల లక్ష్యం కావాలి. అయితే ఇప్పుడున్న ఎస్సీ,ఎస్టీలు అందరితో సమానంగా ఎదగాలంటే రిజర్వేషన్లు సమానంగా అందించడం మినహా ప్రభుత్వం ముందు మరో మార్గం లేదనే చెప్పాలి. ఎస్సీ వర్గీకరణపై విపక్షాలు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా చివరకు ఒప్పుకోక తప్పలేదు. రాజకీయంగా కీలకమైన అంశానికి పార్టీలకు అతీతంగా మద్దతు లభించింది. విపక్షాలు తొలుత అనుమానాలు వ్యక్తం చేసినా, ఎక్కడ తాము ఆ వర్గాలకు వ్యతిరేకం కావలసి వస్తుందేమో అన్న భయంతో అన్ని పక్షాలు మద్దతు ఇస్తూ, వర్గీకరణకు తాము వ్యతిరేకం కాదని చెప్పాయి. మొత్తంగా ఇప్పుడు ఈ రిజర్వేషన్ల వర్గీకరణ అన్నది అత్యతంత వెనకబడిన మాది, మాదిగ ఉపకులాలకు ఎంతో మేలు చేకూరుస్తుంది. ఇదే సందర్భంగా మొత్తం ప్రక్రియపై చర్చించాలి. రాజకీయంగా ఏళ్లుగా రిజర్వేషన్ లబ్ది పొందుతున్న కొన్ని కుటుంబాలు నిరంతరంగా లబ్ది పొందకుండా చూడాలి. మిగతా కుటుంబాలకు కూడా ప్రయోజనాలు చేకూరాలన్న సంకల్పాన్ని ప్రకటించాలి. ఈ కులాల్లోని అన్నివర్గాల ప్రజలకు దీనివల్ల లబ్ది చేకూరిందా లేదా అన్నది చూడాలి. రిజర్వేషన్లను కేవలం అవసరమైన వారికే కల్పించేలా చూడాలి. ఇప్పటికే లబ్దిపొందిన కుటుంబాలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టేలా చట్టం చేయాలి. అప్పుడే రిజర్వేషన్ ఫలాలు అందరికి అందుతాయి. సుప్రీం తీర్పును స్వాగతిస్తూ అవసరమైతే పార్లమెంట్ చర్చించాలి. చట్టసభల్లో రిజర్వేషన్లు కొందరికే పరిమితం కాకుండా చూడాలి. అందరికీ రాజకీయంగా లబ్ది పొందేలా చూడాలి. అప్పుడే రిజర్వేషన్ల ఫలితం అందరికీ దక్కుతుంది.

# మూడు దశాబ్దాల పోరాటానికి దక్కిన విజయం

**అమరులైన మాదిగ పోరాటా యోధలకు అంకితం**

**ఈ తీర్పుతో న్యాయం మా వైపు ఉందని రుజువైంది**

**పోరాటంలో సహకరించిన అందరికీ మా కృతజ్ఞతలు**

**మీడియా ముందు భావోద్వేగానికి గురైన మందకృష్ణ**

న్యూఢిల్లీ, నినాదం:

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాదిగ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్వాగతించారు. కీలక తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయంలో ప్రధానమంత్రి మోదీ, హోంమంత్రి అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబు ఇలా చాలామంది సహాయం చేశారని గుర్తు చేశారు. ఈ విజయం కోసమే 30 ఏళ్లుగా పోరాటం చేశాం. ఎందరినో ఉద్యమకారులను కోల్పోయామన్నారు. అయినా పట్టువదలకుండా ఉప వర్గీకరణ సాధించుకున్నామని అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు చాలా మంది ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. అయితే ఇది ఒకరి గెలుపో ఇంకొకరి ఓటమో కాదన్నారు. దళితుల అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. రానురాను ప్రభుత్వ రంగాల్లో వర్గీకరణ పరిధి తగ్గిపోతుందని అది పెంచేందుకు అందరి నాయకులు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెల్లడిరచింది. వర్గీకరణచేసే వెసులుబాటు రాష్ట్రాలకు ఉండాలని సుప్రీం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుపై



ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ స్పందిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. మీడియా ఎదుటే ఆయన కంటనీరు పెట్టుకున్నారు. 'మా 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించింది. ఈ పక్రియ వేగవంతానికి ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకున్నారు. వర్గీకరణ చేసిన ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నాం. రిజర్వేషన్ల సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు వేయబోతుంది. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యం. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. రీ`నోటిఫికేషన్లు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మందకృష్ణ మాదిగ కోరారు. వర్గీకరణకు జనాభా లెక్కలతో పనిలేదని మరోసారి గుర్తు చేశారు. త్వరలో విజయోత్సవ సభ.. ఇందుకు సహకరించిన వారికి కృతజ్ఞత సభలు ఉంటాయని మందకృష్ణ వెల్లడిరచారు.

# ఎస్సీవర్గీకరణను స్వాగతిస్తున్నాం

**సుప్రీం తీర్పుతో సామాజిక న్యాయం గెలిచింది**

**టిడిపి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది**

**రాయలసీమను రతనాల సీమగా మారుస్తా**

**సాగునీటి సమస్యలు లేకుండా సంపద సృష్టిస్తా**

**శ్రీశైలం పర్యటనలో ఎపి సిఎం చంద్రబాబు వెల్లడి**

**స్వామి అమ్మవార్లను దర్శించుకున్న చంద్రబాబు**

**కృష్ణమ్మకు జలహారతి పట్టిన సిఎం**

నంద్యాల, :

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సమర్థించింది. సామాజిక న్యాయం టీడీపీ సిద్ధాంతం. 2024 ఎన్నికల్లో టికెట్ల విషయంలో సామాజిక న్యాయం పాటించాం. ఈ ప్రభుత్వం అందరిది. అందరికీ న్యాయం జరగాలి. జీరో పావర్టీ కింద ఉన్నపేదలను పైకి తీసుకు రావడమే నా లక్ష్యం. రూ.33 వేల కోట్లు ఖర్చు చేసి పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. దోచుకోవడం, దాచుకోవడం, విధ్వంసం చేయడం వైసీపీ నైజం. రెండు నెలల్లో ఏమి చేశారని వైసీపీ అంటోంది. నేనేమి చేశానో ప్రజలకు తెలుసు. సిద్దేశ్వరం దగ్గర కృష్ణానదిపై బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నీటి సమస్య పరిష్కరిస్తా అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా సున్నిపెంటలో నిర్వహించిన 'మన నీరు`మన సంపద' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం తీర్పుపై స్పందించారు. సామాజిక న్యాయం, దామాషా ప్రకారం ప్రతి వర్గానికి న్యాయం చేయడం తెదేపా సిద్ధాంతం. గతంలో వర్గీకరణకు సంబంధించి ఏబీసీడీలుగా కేటగిరీ తీసుకొచ్చాను. అందరికీ న్యాయం జరగాలి. ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు కూడా అలాగే చేశాం. ఈ ప్రభుత్వం అందరిది.. మీ అందరివాడిగా ఉంటా అని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదని సీఎం విమర్శించారు. ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత తనదని చెప్పారు. సంపద సృష్టితో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం నాడు శ్రీశైలంలో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా సున్నిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం ప్రసంగించారు. ఏపీకి మంచి రోజులొచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు మంచిగా ఉండాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కోరుకున్నానని చెప్పారు. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం, జల హారతి ఇవ్వడం సంతోషమని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేయడం ఎన్టీఆర్ కల అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. రాయలసీమకు నీళ్లు ఇచ్చిన తర్వాతనే తెలుగు గంగ నుంచి చెన్నైకి నీళ్లు తీసుకెళ్లాలని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చెప్పారని గుర్తుచేశారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేశాను. కానీ మాజీ సీఎం జగన్ కేవలం రూ. 2వేల 11 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. జగన్ పాలనలో జనం భయంతో బతికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జనం స్వేచ్ఛగా ఉన్నారు. ఎన్నికల్లో చాలా హామీలు ఇచ్చాను. కానీ ఖజానా ఖాళీ అయింది. మరో రెండు, మూడు రోజుల్లో నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులు నిండుతాయి.

### ఎన్నో ఏళ్ల పోరాటం

# ఫలించింది

**సుప్రీం తీర్పుపై మంత్రుల స్పందన**

**తీర్పును స్వాగతించిన దళిత ఎమ్మెల్యేలు**

హైదరాబాద్:

ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించిందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. సుప్రీం తీర్పును స్వాగిస్తున్నామని చెప్పారు. సుప్రీం తీర్పుకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ చొరవ ఉందన్నారు. తీర్పుకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది పోరాటం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణపై బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నట్లు కనిపిస్తోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఎస్సీ వర్గీకరణపై చర్చ జరుగుతుంటే బీఆర్ఎస్ ఆందోళనలు చేయడం కరెక్ట్ కాదన్నారు. దండోర ఉద్యమానికి అందరూ మద్దతిచ్చారని.. సుప్రీం తీర్పును ప్రతి ఒక్కరు స్వాగతించాలని చెప్పారు. గతంలో అన్ని ప్రభుత్వాలు ఉద్యమానికి మద్దతు ఇచ్చాయని అన్నారు. మరో వైపు బీఆర్ఎస్ సభ్యులు సభలో ఆందోళన చేస్తున్నారు. వీ వాంట్ జస్టిస్ అంటూ నిరసనలు చేస్తున్నారు. దీంతో స్పీకర్ సీరియస్ అయ్యారు. వర్గీకరణ తప్ప ఏ విషయంపై మాట్లాడినా మైక్ కట్ చేస్తామని చెప్పారు. ఇకపోతే వర్గీకరణ తీర్పుపై పలువురు దళిత ఎమ్మెల్యేలు ఆనందం వ్యక్తం చేశారు సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా లాయర్‌ను పెట్టించి, సుప్రీంలో వాదనలు వినిపించారని అన్నారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని అన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో సభకు బిఆర్ఎస్ సభ్యుల హాజరు

**మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని నిరసన**

హైదరాబాద్:

శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మహిళలపై అత్యంత అవమానకరంగా ప్రవర్తించారని భారాస ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. ఈక్రమంలో గురువారం వారు అసెంబ్లీకి నల్లబ్యాడ్జీలతో హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం, డిప్యూటీ సీఎం ప్రవర్తన తమను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. వెంటనే తమ సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులని.. ఎంతో హుందాగా ప్రజలకు సేవ చేసే గుణం వారిదని తెలిపారు. అలాంటి మహిళా నేతలపై ఇంత చులకనగా మాట్లాడటం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదని.. మొత్తం మహిళలపై వారికున్న చులకన భావాన్ని తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. కచ్చితంగా మహి



ళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. మరోవైపు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నలుపు రంగు కోటు ధరించి సభకు హాజరు కావడంపై భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమకు మద్దతుగా నల్ల దుస్తులు ధరించి వచ్చారని పేర్కొంటూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# కోరికలను అదుపులో పెట్టు కోవాలి..

(ఆధ్యాత్మిక చింతన )



కోరికలే అనర్థానికి హేతవురు. అది కావాలి..ఇది కావాలి అని అనవసరమైన కోర్కెలతో మనిషి జీవితాన్ని నరకప్రాయం చేసుకుంటున్నాడు. ఉన్నంతలో బతకడం అవసరం. అందుకే పెద్దలు గొంగడి ఉన్నంత కాలు చాపుకోవాలని అంటారు. అంటే మన స్థోమతకు తగ్గ ఆలోచనలు మాత్రమే చేయాలి. కోరకిలను అదుపులో పెట్టుకోవాలి. వాటికి కళ్లెం వేయాలి. యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమైపోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేవీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.

# రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ మహిళల నిరసన

**చింతల్ మెయిన్ రోడ్డుపై సి.యం రేవంత్ దిష్టిబొమ్మ దహనం.**

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి సి.ఎం.రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి.**





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం న్యూస్)** బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో మాజీ మంత్రి,సీనియర్ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని అసెంబ్లీ సాక్షిగా అక్కలను నమ్ముకుంటే మునుగుతారు,బతుకు బస్ స్టాండ్ అవుతుందని అవమానించిన సి.ఎం.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు మహిళాలో కాన్ని అవమానించినట్టుగా ఉన్నాయని కుత్బుల్లాపూర్ నియోజక మహిళలు తీవ్రంగా తప్పుపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరిం చుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ చింతల్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దిష్టిబొమ్మలను మహిళలు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు తెలంగాణ చీకటి రోజుగా అభివర్ణించారు. తెలంగాణలో ఈ రోజు జరుగుతున్న పరిణామాలు చూస్తే తెలంగాణలో ఉన్న ఆడబిడ్డలకు గౌరవం, రక్షణ లేదని స్పష్టం అవుతుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీలో ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డిని, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని అవమానించే విధంగా అసభ్యంగా మాట్లాడుతూ సభా గౌరవాన్ని మంటగలిపి ఒక తెలంగాణ ఆడబిడ్డలను కించపరిచే విధముగా మాట్లాడిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యల వలన రాష్ట్రంలోను, అసెంబ్లీలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఇది చాలా బాధాకరమైన విషయమని తెలిపారు. క్షుద్రరాజకీయాలే శరణ్యంగా రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి మునిగిపోవడం ఖాయమని మహిళలోకం శాపదార్థాలు పెట్టారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి బేరసారాలు ఆడుతున్న రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని వాపోయారు.రాజకీయాలలో ఓటమి గెలుపులు సహజమని అహంకారం పనికిరాదని 2018ఎన్నికలో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాను అన్న మాటకు మీరు కట్టుబడి ఉన్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మహిళలను అవమానించిన కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని వారు తెలిపారు. వెంటనే సబితా ఇంద్రారెడ్డి తో పాటు రాష్ట్ర మహిళలందరికీ క్షమాపణలు చెప్పాలని కుత్బుల్లాపూర్ నియోజక మహిళలు డిమాండ్ చేశారు.

## మేయర్ దంపతులను కలిసి సమస్యలు విన్నవించిన రజక సంఘం



కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం న్యూస్) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి లను నిజాంపేట్ రజక సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. రజకులకు కేటాయించబడిన దోభి ఘాట్ వద్ద ఫెన్సింగ్, ఇతర సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చించి ధోభి ఘాట్ వద్ద తగిన సదుపాయాల ఏర్పాట్లకు కృషి చేస్తామని వివరించారు.

## హరేరామ హరేకృష్ణ వద్దు-మధ్యాహ్న భోజన కార్మికులే ముద్దు

**కొడంగల్ ఆగష్టు 1 నినాదం న్యూస్** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండిపెట్టే కార్మికుల ను తొలగించి వారి స్థానంలో హరేరామ హరేకృష్ణ అనే స్వచ్ఛంద సంస్థ ను తీసుకువచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో దీనికి శ్రీకారం చుట్టనుందనీ, దానిని పూర్తిగా వ్యతిరేకించారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య. గురువారం కొడంగల్ లోని అంబేద్కర్ కూడలిలో మధ్యాహ్న భోజనం కార్మికులతో కలిసి ఆయన మాట్లాడుతూ, ఎన్నోఏళ్ళుగా అనేక కష్టనష్టాలను అధిగమిస్తూ, ఒడిదుడుకులు ఎదుర్కొంటూ గ్రామీణ మహిళలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారనీ,



హరేరామ రామ హరేకృష్ణ ఫౌండేషన్ తీసుకువస్తే ఇన్ని సంవత్సరాలుగా పనిచేసిన వీళ్ళు ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తంచేశారు. హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ను విరమించుకొని, ఇప్పుడున్న మధ్యాహ్న భోజన కార్మికుల నే కొనసాగించాలని, వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, మధ్యాహ్న భోజన కార్మికులు వెంకట్ లత, లక్ష్మీ, వెంకటమ్మ, సరిత, లావణ్య, జయమ్మ, ఆశమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాదిగల

# విజయభేరి

**మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం.**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం న్యూస్)** మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ ల వర్గీకరణలో ఏబిసిడి వర్గీకరణనెరవేర్చిన ఉద్యమాల వీరుడు సామాజిక పరివర్తలు శ్రీ"మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు, జై బీములు తెలుపుతూ ముందు కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాదిగలు చేస్తున్న 30 ఏళ్ల ఆకాంక్ష ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును స్వాగతిస్తూ దళితుల ఆత్మగౌరవం పెంచిన సామాజిక ఉద్యమ కారులు మాదిగ దండోరా కమిటీకి సామాజికవిప్లవ వందనాలు తెలిపారు. ఎస్సీలలో 59 షెడ్యూల్ ఉప కులాల వారికి అన్ని రంగాల్లో ఆర్థికంగా,విద్యాపరంగా రాజకీయంగా అభివృద్ధి జరిగే విధంగా గురువారం ఏ బి సి డి వర్గీకరణ జరగడానికి సహకరించిన వివిధ రాష్ట్రాలనాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యకార్యచరణ కమిటీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నాయకులు గట్టు అశోక్, బూదాల విజయభాస్కర్ రావు, ఆర్ సిద్దయ్య, ఏసురత్నం,మేకల ఎల్లయ్య, కే. తిరుపతయ్య, జాన్, మంచింటి ఆంజనేయులు, కృపావరం ఆర్ కృష్ణ, యాదమ్మ, రాణి, స్వరూప, అనిల్, సమ్మయ్య, బాలస్వామి, దశరథ ,రాజు, దళిత నాయకులు మందకృష్ణ మాదిగ కు వివిధ రాష్ట్రాల నాయకులకుపాలాభిషేకం చేశారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నించిన బిఆర్ఎస్

**మహిళా నేతలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**కొడంగల్ ఆగష్టు 1 నినాదం న్యూస్):** నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ ఎస్ మహిళా ఎమ్మెల్యే లను అగౌరళపరిచారనీ దానికి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. రోడ్డు పై బైఠాయించి, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని దిష్టిబొమ్మను కాల్చడం ఆపేశారు. ఈసందర్భంగా బిఆర్ ఎస్ నాయకులు కోట్ల మైపాల్, రమేష్, భీంలు లు మాట్లాడుతూ,బిఆర్ మహిళా ఎమ్మెల్యే లను అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసభ్యకరంగా మాట్లాడారని, భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్



చేశారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి మహిళా ఎమ్మెల్యే లను గౌరవించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి,సింగిల్ విండో మాజీ వైస్ ఛైర్మన్ మల్కి రాజు, మాజీ ఎంపిటిసి సభ్యులు శంకర్, మదరప్ప, నారాయణ, మాజీ సర్పంచ్ లు భీములు, మధుసూదన్ రెడ్డి, అశోక్, హన్మ్యా, తోక ఆశప్ప, కృష్ణ, హన్మంతు, శివకుమార్, వెంకట్రాములు, మంజులల్, బాలు, రాజు, కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి చల్లని చూపు గ్రామ ప్రజల పైన ఉండాలి

**ఎర్రని కోటాల లో వైభవంగా బోనాల సంబరాలు**

**చేవెళ్ల ఆగస్టు 01( నినాదం న్యూస్):** ఆషాడ మాసం బోనాల పండుగను అంగరంగ వైభవంగా ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. గురువారం చేవెళ్ల మండలం ఎర్రని కొట్టాల గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి అమ్మవారికి బోనాలతో ఆడపడుచులు నృత్యాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. అనంతరం డప్పులు బ్యాండ్ మోతలు బూతులు బత్తుల పొగలు , యాపకొమ్మలతో నెత్తిన బోనాలను ఎత్తుకొని శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు అమ్మవారి నామస్మరణ మధ్య గ్రామ ప్రజలంతా



బోనం సమర్పించున్నారు. బోనం ఎత్తున ఆడపడుచులంతా పోచమ్మ గుడి ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. పోచమ్మ అమ్మవారికి పసుపు కుంకుమ నైవేద్యం సమర్పించి అమ్మ చల్లగా చూడు అంటూ మొక్కులు మొక్కుకున్నారు. గ్రామదేవతల చల్లని చూపు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో అమ్మవారు చల్లగా చూడాలని కోరుకున్నారు. చివరగా గుడి వద్ద గ్రామంలోని ప్రజలు మహిళలు యువతులు బతుకమ్మ ఆడుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.

ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు ఆడపడుచులు యువకులు పెద్దలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన మండల విద్యాధికారి

**కొల్చారం ఆగస్టు 1 (నినాదం న్యూస్ ):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024 లో విద్యార్థుల యొక్క మెరుగైన ఫలితాల కోసం మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులందరికీ రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 31.07.2024 మొదటి రోజు 50% మంది 01.08.2024 న రెండవ రోజు50% మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

ఇందులో భాగంగా 2రోజు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి నీలకంఠం సందర్శించడం జరిగింది, ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండల విద్యాధికారి గారు విద్యార్థుల్లో



మెరుగైన నైపుణ్యాలు సాధించడా నికి ఏర్పాటు చేసినటువంటి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని,NCERT నిర్దేశించిన సామర్థ్యాలను విద్యార్థులకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సంసిద్ధత చేయాలని అదేవిధం గా ప్రతి విద్యార్థికి కచ్చితంగా చదవడం రాయడం వచ్చే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సంసిద్ధత చేయాలని అదేవిధం గా ప్రతి విద్యార్థికి కచ్చితంగా చదవడం రాయడం వచ్చే విధంగా పెంపొందించాలని అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు సమయపాలన పాటించాలని తెలియ జేయడం జరిగింది. శిక్షణ కార్యక్రమానికి మండల నోడల్ అధికారి సత్యనారాయణ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రిసోర్స్ పర్సన్లు సత్యనా రాయణ, కరుణాకర్, శ్రీరామ్, ఏగొండతోపాటు మండల కాంప్లెక్స్ సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, సాయి రాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో స్థాయి మర్చిన సీఎం ఖబర్దార్

**సీఎం వ్యాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు ఒకటి నినాదం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నిండు సభలో మాజీమంత్రి సీనియర్ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, వికారాబాద్ జిల్లా కేంద్రంలో మరియు దారూర్ మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మల దానం చేసిన బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ జీవితం బస్టాండ్ పాలవుతుం దంటూ ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ఖండిస్తూ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు రాములు, అంజయ్య, వెంకట్రాంరెడ్డి, చంద్రమౌళి, యువ నాయకులు జైపాల్ రెడ్డి, మహేష్, శశికాంత్, రాజు, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పడిగల్ల అశోక్, దేవదాస్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. గాజులరామారం గ్రామంలోని పలువురు స్థానికులకు రోడ్డు వెడల్పు గురించి మున్సిపల్ నుండి వచ్చిన నోటీసులను కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే, ఉపేక్షించేది లేదని అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, అందులో భాగంగానే మునుపెన్నడూ లేని విధంగా బడ్జెట్ లో నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించారని కూన శ్రీశైలం గౌడ్ వివరించారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# ఆడబిడ్డను కంటతడి పెట్టించిన సీఎం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ నిండు సభలో సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పిలుపుతో మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద ఆదేశానుసారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ త్రి



మంకీస్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఎన్ఎంసి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బి అర్ ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, మహిళా నాయకులు, ఎన్ఎంసి బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన తై బజార్ వేలం పాట..

**మున్సిపల్ నిబంధనలకు లోబడే చార్జీలు వసూలు చేయాలి**

**కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి**

**కాప్రా /జవహర్ నగర్, ఆగస్టు 1:నినాదం న్యూస్):** వినియోగదారులతో తైబజార్ నిర్వాహకులు వినయంగా ప్రవర్తించాలని, మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఛార్జీలువసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి హెచ్చరించారు.



గురువారం జవహర్ నగర్ కార్పొరేషన్ కార్యాలయంలోకమిషనర్, మేయర్ శాంతి అధ్యక్షతన తైబజార్ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తైబజార్ వేలంలో ఇద్దరు కాంట్రాక్టర్లుపాల్గొని వేలం పాడగా కొత్తకొండ వేణు రూ. 6.67 లక్షలకు దక్కించుకున్నాడు. వ్యాపారులకు రషీదు అందజేసి ఛార్జీలు వసూలు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ అధికారి ప్రభాకర్ యాదవ్, మేనేజర్ నగేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్స్ లలితాయాదవ్, వేణు, నవీన్, నాయకులుమనోధర్ రెడ్డి , బల్లి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొలను కృష్ణారెడ్డికి హనుమంత రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కొలన్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పార్టీ ముఖ్య నేతల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొని కులం కృష్ణారెడ్డికి శాలువా కప్పి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 18 వార్డ్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, శామీర్ పెట్ ప్రకాష్ రావు, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ మల్లికార్జున్ రెడ్డి, కాసాని సుధాకర్ ముదిరాజ్, వీరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో సీఎం దిష్టిబొమ్మ దహనం

## నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**మణుగూరు ఆగస్టు 1( నినాదం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో గురువారం మణుగూరు పట్టణంలో ప్రధాన రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ...... నిన్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సబితా ఇంద్రారెడ్డి మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకురాలు పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా నిరసిస్తున్నామని అందుకే సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి పై చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని ఆ వ్యాఖ్యలకు సంబంధించి వెంటనే బహిరంగ క్షమాపణ అసెంబ్లీ సాక్షిగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి దిగజారి మాట్లాడుతున్నారని అది ప్రజాస్వామ్యంలో విరుద్ధమని ఆయన విమర్శించారు. ప్రజా వేదికగా ఉన్న అసెంబ్లీ సాక్షిగా ఆడబిడ్డలు ఉసురు పోసుకుంటున్న రేవంత్ రెడ్డికి తగిన శాస్తి జరుగుతుందని ఆయన ఆక్షేపించారు. నిండు సభలో సబితమ్మ కంటినీరు కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి శాపంగా మారుతుందని ఆయన శాపనార్థాలు పెట్టారు. ప్రజా పాలన పేరుతో రేవంత్ రెడ్డి రాక్షసు పాలన సాగిస్తున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. అత్యంత గౌరవమైన ప్రధమైన అసెంబ్లీని కౌరవుల సభగా మార్చేసారని ఆయన దుయ్యబట్టారు. అసలు సిసలు కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డి నీ చెల్లమ్మ గౌరవిస్తే నకిలీ కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి అఘోర పరిచి అవమానిస్తున్నారని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీ గౌరవాన్ని తగ్గిస్తున్నారని సీఎం స్థానానికి తగిన విధంగా మాట్లాడడం లేదని కాంతారావు విమర్శించారు. బడ్జెట్ సమావేశాలు సందర్భంగా అసెంబ్లీలో సమావేశాలు జరుగుతున్న సందర్భంలో అకారణంగా సబితా ఇంద్రారెడ్డిని అవమానించారని ఇది కేవలం కక్షపూరితంగా విమర్శించి ఆమెను మనోవేద గురి చేశారని ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేకపోయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడాయి మాటలు చెబుతూ ప్రజలను మోసగిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఆచరణలో సాధ్యం లేని అమలు చేయలేని హామీలిచ్చి ప్రజలను మోసగిచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి పథకమైన ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసిందని అని అన్నారు. మిగతా పథకాలను గాలికి వదిలేసి కక్షపూరిత మాటలతో కాలం గడుపుతూ ప్రజావేదికగా ఉన్న అసెంబ్లీలో మహిళల అఘౌరపరుస్తూ తన ఆక్రోసాన్ని వెలగకుతున్నారని ఆయన విమర్శించారు. కొద్ది రోజుల్లోనే సబితా ఇంద్రారెడ్డి రెడ్డి శాపం తలిగి సీఎం రేవంత్ రెడ్డి పదవి ఊడిపోవడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. నేటి నుండి సీఎం రేవంత్ రెడ్డి రోజులు లెక్క పెట్టుకోవాలని మహిళను అవమానపరిచిన ఏ ప్రభుత్వం నిలబడలేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మనసు మార్చుకుని సబితా ఇంద్రారెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ జీవిత త్యాగ ఫలితమే ఈ తీర్పు

## వర్గీకరణనకు సహకరించిన బిజెపి పెద్దలకు ధన్యవాదాలు



**ముదిగొండ , ఆగస్టు 1 (నినాదం న్యూస్)** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కోసం తన జీతాన్నే త్యాగం చేసిన మందకృష్ణ మాదిగ త్యాగ ఫలితమే నేడు వర్గీకరణ తీర్పుని మండల ఏం ఆర్ పి ఎస్, ఏం ఏస్ పి ఇంచార్జీ నూకల నాగేశ్వరరావు మాదిగ అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ అన్న ఎన్నో అవమానాలు, అవహేళనలను, అరెస్టులను జైలను అధిగమించి జాతి కోసం, జాతి ప్రయోజనాల కోసం 30 సంవత్సరాలుగా ఏకదాటగా పోరాడి నేడు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలుకు ప్రధాన కారకులైన మందకృష్ణకి జాతి జీవితకాలం రుణపడి ఉంటుందన్నారు. మాదిగ జాతికి మందకృష్ణ ఎస్సీ వర్గీకరణ అంకితం చేశారున్నారు. వర్గీకరణనకు సహకరించిన బిజెపి పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. 30 సంవత్సరాలు సుదీర్ఘంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి సహకరించిన మీడియా మిత్రులకు శ్రేయోభిలాషులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. రానున్న తరానికి వారి భవిష్యత్తుకు పునాది వేసిన మాదిగ అన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముదిగొండ మండల అంబేద్కర్ ప్రధాన సెంటర్లో ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, బానసంచార కాల్చి, కేక్ కట్ చేసి మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో మండలంలో కొత్త వాతావరణం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి ముదిగొండ మండల ఎంఆర్పిఎస్, ఎంఎస్పి వివిధ ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు నాయకులు భారీగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# కాలేజి మంజూరు కోసం సీఎంకు ఎమ్మెల్యే వినతిపత్రం

## హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు



**ఆళ్లపల్లి ఆగస్టు 1 నినాదం న్యూస్):** పినపాక నియోజకవర్గ పరిధిలోని ఆళ్లపల్లి మండలం పూర్తిగా వెనుకబడిన గిరిజన మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావున ఈ మండలంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గానికి చెందిన నిరుపేదలు ఈ నేపథ్యంలో పదవ తరగతి తరువాత పై చదువు ఇంటర్మీడియట్ కొనసాగించటానికి దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్థిక పరిస్థితులు అనుకూలించ అందుబాటులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ లేకపోవుట వలన చాలామంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యకు దూరమవుతున్నారు అని ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు చేయాలని స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేయడంతో ఆళ్లపల్లి మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ ఓ ప్రకటనలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గోదావరి వరదల్లో రెండు మృతదేహాలు లభ్యం



**మణుగూరు ఆగస్టు 1( నినాదం న్యూస్) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరదలతో ఉప్పొంగిన వరద గోదావరిలో గుర్తు తెలియని రెండు మృతదేహాలు కొట్టుకొని వచ్చి అశ్వాపురం మండలం అమ్మగారి పెల్లి వద్ద పరివాహ ప్రాంతాల్లో పడి ఉన్నాయి. సమాచారం తెలుసుకున్న అశ్వాపురం పోలీసులు స్థానిక తహసిల్దార్ వారి సిబ్బంది సంఘటన ప్రదేశానికి తరలి వెళ్లి మృతదేహాలను పోస్టుమార్టంకు మణుగూరు తరలించారు. మృతదేహాలు పై ఉన్న దుస్తులు గుర్తు ఆధారంగా వాట్సాప్ మెసేజ్ ద్వారా సమాచారాన్ని ప్రజలకు అందించారు. నల్ల ఫాంట్ తెల్ల చొక్కాలు ధరించి ఉన్న ఇద్దరు గుర్తు తెలియని రెండు మృతదేహాలను గుర్తుపట్టిన వారు ఎవరైనా వచ్చి మణుగూరు మార్చిరిలో ఉన్న వ్యక్తులను తీసుకొని వెళ్లాలని రెవెన్యూ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# జ్వరంతో గిరిజన వ్యక్తి మృతి



**ఆళ్లపల్లి ఆగస్టు 1 (నినాదం న్యూస్):** అనారోగ్యం జ్వరంతో బాధపడుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని చంద్రాపురం గ్రామానికి చెందిన కొరస కమలహాసన్ 30 సంగత నాలుగైదు రోజుల నుంచి అనారోగ్యం జ్వరం టైఫాయిడ్, మలేరియా, కామెర్లతో బాధపడుతూ కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య మంజుల, కుమారుడు ఉన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం



**ఆళ్లపల్లి ఆగస్టు 1 నినాదం న్యూస్):** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల దళితుల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం మండల పరిధిలోని మర్కోడులో అంబేద్కర్ విగ్రహానికి పాలబిషేకం చేశారు.అనంతరం దళితులు విలేకరులతో మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ కొరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమేనని హర్షం వ్యక్తం చేశారు.ఏడుగురు జడ్జిలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించిడం,చారిత్రాత్మక తీర్పుతో పేదవర్గాలకు అండగా నిలబడడం కోసం ఇచ్చిన తీర్పుగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ కీసరి రమేష్, దొడ్డి రాము, ఇనుముల సమ్మయ్య, రమేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఆటో డ్రైవర్ల దినోత్సవం వేడుకల్లో సుడా చైర్మన్



**కరీంనగర్, ఆగస్టు 1(నినాదం న్యూస్):** ఆటో డ్రైవర్ ల దినోత్సవం సందర్భంగా మంచిర్యాల చౌరస్తా వద్ద గల లోకల్ ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ లు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ ల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇచ్చే విధంగా హామీ ఇవ్వడమైనదని త్వరలో హామీ నెరవేర్చుతుందని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చుతూ పొరపాటున ఆటోలలో మరచిపోయిన విలువైన వస్తువులను తిరిగి వారికి అందించడం ఆటో డ్రైవర్ లకు ఉన్న గొప్పగుణం అని నరేందర్ రెడ్డి అన్నారు. మద్దెల మల్లేశం అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో మరచిపోయిన ఇరవై వేల రూపాయలు ఉన్న పర్సును ప్రయాణికుడికి అందించినందుకు సుడా చైర్మన్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు చలిమెల రామ చంద్రం,కాడే రఘుపతి,డి జితేందర్,ఎండి చాంద్,దండి రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మిరాజ్,కీర్తి కుమార్, మామిడి సత్యనారాయణ రెడ్డి,ఇమ్రాన్, మహాలక్ష్మి,కిరణ్ రెడ్డి,మాచర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో డెంగ్యూపై అవగాహన సదస్సు



**కరీంనగర్, ఆగస్టు 1(నినాదం న్యూస్ ):** ఆరోగ్యకరమైన జీవనంతో చాలా చక్కటి ఫలితాలు సాధించవచ్చని కార్యకలపాలు చాలా ఊషారుగా నిర్వర్తించగల్గుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ బాలికల ఇటెక్నో స్కూల్ లో సైన్స్ విభాగం ఉపాధ్యాయులచే డెంగ్యూ పట్ల అవగాహన కల్పించడానికి నిర్వహించినటువంటి సదస్సు పోస్టర్ అవిష్కరణకై ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ, ఆరోగ్యం చక్కగా ఉంటేనే మన రోజు వారి పనులను ఎటువంటి అడ్డంకుల లేకుండా చేయగల్గుతామని చెప్పారు. వారు మాట్లాడుతూ, డెంగ్యూ చాలా భయంకరమైనదని ప్రాణహాని కల్గిస్తుందని తెలుపు తూ ఈ వ్యాధి సోకినవారు సరైన వైద్యం తీసుకోవాలని సలహా ఇచ్చారు. చాలా మందికి అవగాహనలేమితో ప్రాణాలను సైతం కోల్పోతున్నారని అవేదన వ్యక్తం చేసారు.ఈవ్యాధికి చాలా లక్షణాలు ఉన్నాయని ఏ లక్షణం ఏర్పడ్డా ఎటువంటి ఆలస్యం లేకుండా డాక్టర్ని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని చెప్పారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మరియు పరిశుభ్రమైన నీరు ను త్రాగాలని చెప్పారు. మన దేశంలో ఈ వ్యాధిని అరికట్టడానికై చాలా ప్రణాళికలు రూపొందించి విజయవంతంగా అమలు పరుస్తున్నారని చెప్పారు. ఎటువంటి భయాందోళనకు గురికాకుండా వైద్యుల సలహ మేరకు మందులను వాడాలని చెప్పారు.చాలా చక్కటి వాతావరణాన్ని ఎప్పటికప్పుడు ఉండేటట్టుగా చూసుకోవాలని చెప్పారు. సమావేశంలో దృశ్యమాలికల ద్వారా చాలా అవగాహన కల్పించి పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గోన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల, ఆగష్టు 01 ( నినాదం న్యూస్):** ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులతో స్కూల్లో జరుగుతున్న విషయాలపై ఆరా తీశారు. క్లాస్ రూమ్ లో ఎలా బోధిస్తున్నారు... వెనుకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వయసున్నారా లేదా విషయాలు అడిగి తెలుసుకున్నారు. మీ పరిధిలో వున్న స్కూల్ లను విజిట్ చెయ్యాలని ఆదేశాలు ఇచ్చారు. పిల్లలులో ఏ బి సి డి కేటగిరిలో ఉన్న వివరాలు తెలుసుకున్నారు.సి కేటగిరి ఉన్న పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ చూపా లని, బోధన విధానం పిల్లల ప్రగతి ఇంగ్లీష్ హిందీ మ్యాస్, సబ్జెక్టులపై పిల్లలకు చదవడం రాయడం పై ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు. అలాగే అన్ని స్కూల్ లో బేసిక్ టెస్ట్ నిర్వహించాలని తెలిపారు. స్కూల్ ప్రతి టీచర్స్ ప్రిన్సిపాల్ సమయపాలన పాటించాలి ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.డిఈఓ, జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీడీఎస్ సేవలను వినియోగించుకోవాలి: సిడిపిఓ



**కారేపల్లి, ఆగస్టు 01 (నినాదం న్యూస్):** కారేపల్లి మండలం నుంచి బదిలీ మీద వెళ్లిన సూపర్వైజర్ల స్థానంలో కొత్త సూపర్వైజర్స్ బదిలీపై వచ్చి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ దయామణి వచ్చిన సూపర్వైజర్లకు మండలంలోని సెక్టార్లు కేటాయించారు. విశ్వనాథపల్లి సెక్టార్ కు జి. రాధమ్మ, గాంధీనగర్ సెక్టార్ టీ. గీతాబాయి, చీమలపాడు సెక్టర్ ఎం రమణ,గేట్ కారేపల్లి సెక్టర్ పి దేవేంద్రమ్మ ను నియమించారు. సిడిపిఓ మాట్లాడుతూ.. సూపర్వైజర్లు అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ సేవలను మహిళలకు గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ సద్వినియోగం చేసుకునే విధంగా సేవలు అందించాలని సూచించారు.

# తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి




**ఆళ్లపల్లి ఆగస్టు 1 నినాదం న్యూస్):** తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి అన్నారు. మండల పరిధిలోని ఆళ్లపల్లి ఎస్సీ కాలనీలో పాతూరు పంచాయతీ తీగలంచ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ సుమలత, మమత, ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం అప్పుడే పుట్టిన చిన్నారి వయసు నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని, డబ్బా పాలు వద్దని తెలుపుతూ అంగన్వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలు ఈ నెల ఒకటి నుంచి 7 వరకు కొనసాగుతుందని సూపర్వైజర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తల్లిపాల యొక్క ప్రాధాన్యత గురించి తలులకు క్షేత్రస్థాయిలో తెలియజేసి, బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు పట్టించాలని, తల్లిపాలతోనే సరి సమానంగా పోషక విలువలు కలిగిన ఆహారమే లేదని అందువలన ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తుంచుకొని పిల్లలకు తల్లిపాలు తప్పనిసరిగా అందించాలన్నారు. గర్భిణిగా ఉన్నప్పటి నుంచే మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ సమృద్ధిగా పాలను ఇవ్వగలుగుతారని అన్నారు. ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు వారిచ్చే సలహా సూచనలు పాటించినట్లయితే తల్లి పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించిన వేళ..



**కొల్చారం ఆగస్టు 1( నినాదం న్యూస్ )** ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించిన నేటి రోజు ఎస్సీ వర్గీకరణ బిల్లు సుప్రీంకోర్టులో పాసైన సందర్భంలో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన ఎస్సీ ఎస్టీ యువకులకు. మెదక్ జిల్లా కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ మేధావులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదములు. తెలియజేశారు. అట్టి ఎస్సీ వర్గీకరణ కోసం బిల్లు ఆలస్యం కావద్దని మన ప్రియతమ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు. దామోదర్ రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి ఢిల్లీకి పంపి బిల్లుపై సుదీర్ఘ పోరాటం చేసి .నేటి రోజున ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అవ్వడం కోసం వారు ఎంతో కృషి చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేటి వర్గీకరణ బిల్లు ద్వారా ఎస్సీ ఎస్టీలకు ఉద్యోగ నియమాకల్లో గాని రాజకీయ అవకాశాలు గాని ఎక్కువగా రావడంతో వారు మరింత ఉన్నతంగా ఎదగడానికి దోహదపడతాయని ఈ సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కొల్చారం మండల ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలకు వారికి ప్రత్యేక ధన్యవాదములు. శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువతి ఆత్మహత్యాయత్నం

**ఆళ్లపల్లి ఆగస్టు 1 నినాదం న్యూస్):** పురుగు మందు తాగి ఓ యువతి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన గురువారం చోటుచేసుకుంది. సీతానగరంకి చెందిన గొగ్గెల నరసింహారావు, ఈశ్వరమ్మ దంపతుల కుమార్తె అనూష తండ్రి మందలించారని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగింది. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు.

# పేద ప్రజల జోలికొస్తే సహించేది లేదు.

### పేదలకు ఇచ్చిన భూములు గుంజుకోవడం దుర్మార్గం

### వారికి అండగా నిలబడతాం బీజేపీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్.



**జమ్మికుంట, ఆగస్టు 1(నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ ప్రాంతంలో 2007వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం దాదాపు 371 మంది నిరు పేద ప్రజలకు నివేశన స్థలాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందని అందులో కొంతమంది ఇండ్లు నిర్మించుకోగా, మరి కొంతమంది ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇండ్లు నిర్మించుకోలేకపోయారని ఇండ్లు నిర్మించుకోక ఖాళీగా ఉన్న భూములను స్థానిక మున్సిపల్ అధికారులు అక్రమంగా ఆక్రమించుకొని అందులో చెత్త వేయడం జరుగుతుందని సంబంధిత బాధితులు వాపోయారు. బాధితులకు మద్దతుగా గురువారం బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు సంబంధిత ప్రాంతానికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన భూములలో అక్రమంగా మున్సిపల్ అధికారులు చెత్త వేయడం దుర్మార్గమని మండిపడ్డారు. మున్సిపల్ పరిధిలోని అనేక ప్రభుత్వ భూములను మున్సిపల్ పాలకవర్గంలోని కొంతమంది కౌన్సిలర్లు అక్రమంగా ఆక్రమించుకున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు పేదలకు ఇచ్చిన భూములలో ఇండ్లు నిర్మించుకోలేదనే నేపంతో వారి భూములను ఆక్రమించుకోవడం సరైన పద్ధతి కాదని బీజేపీ నాయకులు హితువు పలికారు. వెంటనే మున్సిపల్ అధికారులు పేద ప్రజలకు ఇచ్చిన భూముల్లో వేసిన చెత్తను అక్కడి నుండి తీసివేయాలని డిమాండ్ చేశారు లేనట్లయితే పేద ప్రజల పండగ భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యుల పైన చర్యలు తీసుకొని ఆ భూములను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు భూమిని ఇస్తామని చెబుతా ఉంటే జమ్మికుంట మున్సిపల్ పరిధిలో మాత్రం పేదలకు ఇచ్చిన భూములను గుంజుకోవడం ఎంతవరకు సమంజసం అని అధికారులను ప్రశ్నించారు. పట్టణంలో ఉన్న నిరుపేదల భూములను ఆక్రమించుకోవాలని చూస్తే భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ చూస్తూ ఊరుకోదని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, పల్లపు రవి, కైలాష్ కోటి గణేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటికలు స్వరూప, మేక సుధాకర్ రెడ్డి, మోడెం రాజు, బల్సుకురి రాజేష్ గిరివేని విజేందర్, కొండ్లె నాగేష్ , మల్లాడి సమ్మిరెడ్డి, శనిగరపు రవి,ముకుందం సుధాకర్,కన్నెబోయిన బద్రి, కుంభాల వెంకట్రాజ్యం, ఆకుల కిషన్,నాగపురి విజయ్, వీణవంక శివ యాంసాని సమ్మయ్య, తాళ్లపల్లి తిరుపతి కనుమల లక్ష్మి, కొండ్ల సులోచన, జాల రంజిత్, భూ బాధితులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శభాష్ ఖాకీ సారు..



**కారేపల్లి, ఆగస్టు 01 (నినాదం న్యూస్):** ఖాకీ సారు తన విధులను నిర్వర్తిస్తూ నిజాయితీని కనబరిచి పలువురి చేత శభాష్ అనిపించుకున్నారు. ఇల్లందు పట్టణంకు చెందిన పూణెం సందీప్ గురువారం కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో పర్సు పోగొట్టుకున్నాడు. అదే ఏరియాలో బ్లూ కోర్టు విధులు నిర్వహిస్తున్న బి శంకర్ కానిస్టేబుల్ కు పర్సు దొరికింది. పర్సులో ఉన్న ఐడీ కార్డు ఆధారంగా సందీప్ ను పిలిపించి అందులో ఉన్న నాలుగు వేల ఐదు వందల రూపాయలు నగదు, ఐడి కార్డులను అతనికి కారేపల్లి రూరల్ సిఐ. తిరుపతి రెడ్డి, ఎస్ఐ ఎన్. రాజారాం చేతుల మీదుగా అందజేశారు. దొరికిన పర్సు ను యువకుడుకు అందించిన కానిస్టేబుల్ శంకర్ ను పలువురు అభినందించారు..

## నయీమ్ నగర్ (పెద్ద మోరి) నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ లో దశబ్దాలుగా ముంపు ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహానగరంలోని ప్రధాన సమస్యగ ఉన్న నయిం నగర్ (పెద్ద మోరి ) నిర్మాణ పనులను శరవేగంగా జరుగుతున్నాయని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ నగర్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి పనుల పురోగతిని పరిశీలించారు.ఖాజీపేట ఆర్ ఓ బి పరిశీలించారు. నయీంనగర్ బ్రిడ్జి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ప్రారంభించేలా చర్యలు చెపడుతున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజుల్లోనే ఖాబ్జాలకు గురైనా ప్రాంతాలను గుర్తించి పరిష్కార చేస్తున్నాం. కాబట్టే ఇటీవలే కురిసిన వర్షాలకు గత చర్యలు పునరావృతం కాలేదని తెలిపారు.బ్రిడ్జి పనులతో పాటు పాదారక్షకుల మార్గ%శీ%, మోరి పనులను కూడా నిర్ణత సమయంలో పూర్తి చేస్తామని తెలిపారు.పాలక వర్గం,అధికారులు సమిష్టిగా కదిలి వెళ్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఖాజిపేట బ్రిడ్జ్ పనులను కూడా వేగవంతం అయ్యేలా ఇప్పటికే డిజైన్ ల కోసం కలకత్తా బృందంతో మాట్లాడటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బట్టి శ్రీనివాస రావు, ఈ వి శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, తోట వెంకన్న, మానస రామ్ ప్రసాద్, చీకటి శారదా ఆనంద్, గుంటీ రజిత శ్రీనివాస్,రాజు జిల్లా మహిళా బ్లాక్ అధ్యక్షులు బంక సరళ, సంపత్, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, రహీమున్నిస్సా బేగం, మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

### -మున్సిపల్ కమిషనర్, కుడా వైస్ చైర్మన్ అశ్విని తనాజీ వాకాడే



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 (నినాదం న్యూస్):**
36 ఏండ్లు కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ లో వివిధ హోదాలో ఎలాంటి మచ్చ లేకుండా స్వామి గౌడ్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్, కుడా వైస్ చైర్మన్ అశ్విని తనాజీ వాకాడే హాజరై మాట్లాడాతూ పట్టణ అభివృద్ధి లో స్వామి గౌడ్ మార్క్ కనిపిస్తుందన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబానికి సమయం కేటాయించాలని సూచించారు. ఆయురారోగ్యాలతో జీవించాలని, భవిష్యత్ లో కుడా అభివృద్ధి కి ఎలాంటి సేవా కావాలన్న అందుబాటులో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చీప్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, కూడ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధువు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ గా బిక్షాలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 (నినాదం న్యూస్):**

కాకతీయ విశ్వవిద్యాలయ ఈ సి ఈ విభాగ అధిపతి డాక్టర్ కే బిక్షాలు లు ను న్యూ ఢిల్లీ లోని అల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గా ఆ సంస్థ విశిష్ట నిపుణుల లో ఒకరిగా గుర్తించిందని, దీనికి సంబందించిన మెయిల్ అందినట్టు డాక్టర్ బిక్షాలు తెలిపారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిశీలన, అనుమతి తీసుకోవడానికి వచ్చే ఇన్స్టిట్యూట్‌లకు సంబంధించిన కేసుల మూల్యాంకనంలో నిపుణులు గా వ్యవహరిస్తారు. డాక్టర్ బిక్షాలు ను రిజిస్ట్రార్ ఆచార్య పి మల్లారెడ్డి, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, అబినందించారు.

## విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఎన్నిక



**కేసముద్రం,ఆగస్టు 01 (నినాదం న్యూస్):**
విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు దూదికట్ల ప్రకాశాచార్యులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో మండల విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో మండల సంఘం అధ్యక్షుడిగా అరేందుల ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శిగా గద్దోజు యశ్వంత్ఆచార్యులు, కోశాధికారిగా వరంగంటి రాఘవేంద్ర చారి, ఉపాధ్యక్షుడిగా బొమ్మనపల్లి రఘునాధ చార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం కార్యదర్శి గుండోజు వాసుదేవాచార్యులు, కోశాధికారి పత్తిపాక కుమారస్వామి, సహాయ కార్యదర్శి అక్కెన పల్లి అశోక్,మండల విశ్వబ్రహ్మణ పురోహితులు కందాళం వాసుదేవాచార్యులు , బెజ్జం శరత్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం

**కేసముద్రం ఆగస్టు 1, (నినాదం న్యూస్):**

కేసముద్రం లయన్స్ క్లబ్ ఫాస్ట్ జోన్ చైర్ పర్సన్ గారైన ఎర్నం శ్రీరాములు కుమారుడు నరేష్ జన్మదినం సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల యందు మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో పాస్ట్ జోనల్ మేనేజర్ యర్నం శ్రీరాములు ఊకంటి యాకూబ్ రెడ్డి సభ్యులు మారం సమ్మిరెడ్డి, సట్ల శివ, భరత్, పరంకుశం శ్రీహరి, వెంకటేష్, క్లబ్బు ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి పావని, ఉపాధ్యాయులు రాధిక, ధనలక్ష్మి, సోమలక్ష్మి, అపర్ణ, అర్చన, మరియు కళాశాల బాలికలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం

- నిరాశ్రయుడైన బత్కయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- నాలుగు రోజులైనా పాలకులు స్పందించకపోవడం బాధాకరం
- ఓట్ల కోసం కాదు ప్రజల కోసం పనిచేసేవాడే నాయకుడు
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**కాటారం ఆగస్టు 01 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెంలో గత నాలుగు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇళ్లు దగ్గమైన బతుకయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సర్వం కోల్పోయి నిరాశ్రయుడైన బతుకయ్యకుటుంబాన్ని స్థానిక పాలకులు, అధికారులు పరామర్శించకపోవడం విడ్డూరమన్నారు. పొట్టకూటి కోసం కులవృత్తిని నమ్ముకుని బోర్లగూడెం గ్రామంలో ఉపాధి పొందుతున్న బతుకయ్య నాలుగు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో పని ముట్లు, యంత్రాలతో పాటు సర్వం కోల్పోయి సుమారు రూ.10లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందన్నారు. ఇప్పటి వరకు అధికారులు వచ్చి కనీసం విచారణ చేయలేదని, కాంగ్రెస ప్రభుత్వంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఆయన విమర్శించారు. ఉపాధితో పాటు సర్వం కోల్పోయిన బతుకయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఇప్పటి వరకు స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ఎవరూ రాకపోవడంతో బతుకయ్య స్వయంగా తనకు ఫోన్ చేసి మీ ద్వారానైనా ప్రభుత్వానికి తన గోడు తెలియాలని కోరారని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కులవృత్తులను ప్రోత్సహిస్తున్నామని చెబుతున్నారే కానీ ఇలాంటి వారికి కనీసం సాయం అందించడంలేదన్నారు. అగ్ని ప్రమాదంతో ఆస్తినష్టం జరిగి సర్వం కోల్పోయి ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్న బతుకయ్య కుటుంబానికి సాయం చేయాలనే ఆలోచన స్థానిక నాయకులకు, ఎమ్మెల్యేకు రాకపోవడం బాధాకరమన్నారు. అక్రమ దందాలను ప్రోత్సహిస్తూ కమీషన్‌లు తీసుకుంటున్న స్థానిక పాలకులు ఇలాంటి పేదల కోసం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓట్ల కోసమే కాకుండా ప్రజల కోసమే పనిచేసే వాడే నిజమైన నాయకుడని, స్థానిక ఎమ్మెల్యే కేవలం ఓట్ల కోసం మాత్రమే చూస్తున్నాడే తప్ప ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. తాను స్థానికంగా లేకపోవడంతో ఆలస్యం అయిందని, తనకు తెలిసిన వెంటనే బతుకయ్య కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పినట్లు ఆయన తెలిపారు, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బతుకయ్య కుటుంబానికి న్యాయం చేస్తామని అన్నారు. బతుకయ్య కుటుంబానికి అండగా నిలిచి ప్రభుత్వ పరంగా సాయం అందించేలా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహించండి



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 (నినాదం న్యూస్):**
అంకితభావంతో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, కాకతీయ యూనివర్సిటీరిజిస్ట్రార్ ఆచార్య పి మల్లారెడ్డి అన్నారు. వైస్ ఛాన్సలర్, ఇంచార్జ్ కరుణ వాకాటి ఐ ఎ ఎస్ అనుమతుల మేరకు విశ్వవిద్యాలయం లో ఆగష్టు 1 వ తేది నుంచి నూతన సెక్యూరిటీ సర్వీసెస్ విధులు చేపడుతున్న సందర్భంలో సెక్యూరిటీ గార్డ్ లు, సూపర్ వైజర్ ల తో విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణ మైదానం లో మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ను పరిరక్షించటం లో ముందుండాలని, ఆయన అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా, యూనివర్సిటీ లో ఇతరులు ప్రవేశించకుండా, అవసరమున్న వారికీ సహకారం చేస్తూ, సేవా గుణం తో పని చేయాలని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ వైస్ ఛాన్సలర్ ఇంచార్జ్ నూతన సెక్యూరిటీ సర్వీస్ కొరకు అనుమతి మంజూర్ చేసారన్నారు. అవసరమున్న సందర్భం లలో విజిటర్, విద్యార్థి, ఉద్యోగి యొక్క గుర్తింపును కుడా కోరవచ్చు అన్నారు, రోజు వారి పర్యవేక్షణ తో పాటు వారి పని తీరు సామర్థ్యాలను మూల్యా%శీ%కనం చేస్తామన్నారు. నిరంతర పర్యవేక్షణ కోసం వ్యవస్థ ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుత అవసరాల మేరకు మహిళా గార్డ్ లను కుడా నియమించినట్టు, సెక్యూరిటీ గార్డ్ లకు దశ, దీశా నిర్దేశనం చేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, వ్యాయమ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ టి బి టి ప్రసాద్, సహాయ రిజిస్ట్రార్ సి హెచ్ ప్రణయ కుమార్, డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సెక్యూరిటీ ఆఫీసర్ డాక్టర్ దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జస్మిత్ సాయి పటేల్ పుట్టిన రోజు వేడుకలు

### -ఆశీర్వదించిన మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు



**కేసముద్రం ఆగస్టు 01, (నినాదం న్యూస్):**
కేసముద్రం పట్టణానికి చెందిన నల్లగొండ శరత్ కుమార్-సుప్రజ కుమారుడు జస్మిత్ సాయి పటేల్ (పాన్ షాపు యాకయ్య మనవడు) మొదటి పుట్టినరోజు వేడుకలు హరిహర గార్డెన్ లో ఘనంగా జరిగాయి వేడుకల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పాల్గొని బాబుని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావుల మురళి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, తరాల సుధాకర్, భూక్యా జగన్, హరికృష్ణ, ఎండి సమీర్, బానోత్ అభి, తదితరులు పాల్గొన్నారు...

## ఇంటికన్నెలో పంటల పరిశీలన



**కేసముద్రం, ఆగస్టు 1, (నినాదం న్యూస్):** గురువారం రోజున మహబూబాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు, శ్రీ ఎం లక్ష్మీనారాయణ వానకాలం 2024 పంట నమోదు, పున పరిశీలన కార్యక్రమానికి హాజరై వివిధ పంటలను పరిశీలించారు. అందులో భాగంగా ఈరోజు కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో సందర్శించడం జరిగింది,వారు మాట్లాడుతూ ప్రస్తుతము పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉద్రుతి ఎక్కువగా గమనించినందున రైతు సోదరులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు. రసం పీల్చే పురుగులైన పెనుబంక,తామర పురుగులు నివారణకు, మోనోక్రోటోప్రాస్ అను మందు ఒక లీటర్ నీటికి 1.6 ఎం ఎల్ లేదా ఎసిపెట్ ఒక లీటర్ నీటికి 1.5 గ్రాములు లేదా ఇమిడా క్లోపేడు అను మందు 0.5 ఎం ఎల్ ఏదైనా ఒక మందు తోపాటు వేప నూనె 1500 పి పి యం ఒక లీడర్ నీటికి 5 ఎం ఎల్ వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసి రసం పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని వారు తెలిపారు. అనంతరం కేసముద్రం మండలం లోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువులు, పురుగుమందుల రిజిస్టర్లు, ఈపాస్ మిషను, బ్యాలెన్స్ మరియు గోదాం బ్యాలెన్స్, ఇన్వాయిసులను, మండల వ్యవసాధికారి కేసముద్రం బి వెంకన్న తో కలిసి తనిఖీ చేశారు, వారు మాట్లాడుతూ ప్రతి డీలరు ఎరువులు మరియు విత్తన,పురుగుల మందుల నియంత్రణ చట్టము కు లోబడి వ్యాపారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, బి సుమన్ ,కె రవి వర్మ లు మరియు రైతులు పాల్గొన్నారు.

## పోరిక సాయి శంకర్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**కేసముద్రం ఆగస్టు 1, (నినాదం న్యూస్):**
కేసముద్రం పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు ముజ్జు షేక్. ఈ కార్యక్రమంలో మైనార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎండి రషీద్ ఖాన్, నాయకులు సయ్యద్ ఇబ్రహీం, ఎండి గౌస్, ఎండి నసీర్ పాల్గొన్నారు...

## మందకృష్ణ వర్గీకరణ పోరాట ఫలితంతోనే సుప్రీంకోర్టు సంచలమైన తీర్పు



**కాటారం ఆగస్టు 01 నినాదం న్యూస్ :**
28 సంవత్సరాలు నుండి నేటి వరకు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ కొరకు నిరంతంగా పోరాట ఫలితం సుప్రీంకోర్టు తీర్పు మందకృష్ణ మాదిగ అన్ని వర్గాలకు ఆదర్శంగా నిలబడి నేనున్నానని ప్రజలకు అండగా నిలబడ్డ జననేత మందకృష్ణ వెనుకబడ్డ జాతులు పట్ల మరియు ఆ తెగలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఎంతో కాలం నుండి రాజకీయ కుట్రలకు కుతంత్రాలకు అవమానాలను ఎదుర్కొంటూ తాను మాదిగ బిడ్డ అని చెప్పుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వాలకు గడగడలాడిస్తూ ఎన్నో యుద్ధభేరి మహాసభలను ఏర్పాటుచేసి ప్రజలను చైతన్యం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కాకుండా దేశవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ అంటేనే ప్రభుత్వాలకు వణుకు పుట్టించిన మహానేత ముందు కృష్ణ మాదిగ వారి పోరాటం వల్ల శాశ్వతంగా భవిష్యత్ తరాలకు వెనుకబడ్డ కులాలకు ఆ తెగలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల మేమెంతో మా వాటా అంతా ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు నేడు సుప్రీంకోర్టు సంచలమైన తీర్పుని ప్రకటించి ఆ రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీ ప్రజల పక్షాన అసెంబ్లీలో జనాభా ప్రతిపాదికంగా ఏ బి సి డి వర్గీకరణను వెంటనే అమలు పరిచే విధంగా చర్యలతో పాటు నేటి నుండి ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో వర్గీకరణ ఎస్సీ ఎస్టీలకు వెంటనే అమలుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

## తల్లిపాలు బిడ్డకు అమృతం



**నూతనకల్ ఆగస్టు 1 (నినాదం న్యూస్):**
బిడ్డ ఆరోగ్యానికి పునాది.. తొలి పోషణ..రక్షణ ఇచ్చేది తల్లిపాలు మాత్రమేనని శిశు ఎదిగేందుకు అన్ని పోషకాలను సమకూర్చేవి ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడేవి చనుపాలు అని నవజాత శిశువుల సరైన అభివృద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని గురువారం మండల పరిధిలోని యడవల్లి,టీక్యతండా కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడి సూపర్వైజర్ పద్మ, వైద్యాధికారి చరణ్ అన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఏఎన్ఎం పుష్పలత, అంగన్వాడి టీచర్లు లలిత,లక్ష్మి, నాగమ్మ, బుజ్జమ్మ, ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీ, పిల్లలు, పాల్గొన్నారు.

## జిల్లా పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 నినాదం న్యూస్:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 3వ తేదీన రాష్ట్ర మంత్రులు జిల్లా పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం గణపురం మండలం, మైలారం గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మంత్రులు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేజి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మైదానాన్ని పరిశుభ్రం చేసి వాటర్ ప్రూఫ్ టెంట్, కుర్చీలు వేయాలని అన్నారు. మంచినీరు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వాహనాలు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది ఎలాంటి అంతరాయం రాకుండా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, ఆర్డీఓ మంగిలాల్, ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం సక్రమంగా అందించండి

**నూతనకల్ ఆగస్టు 1(నినాదం న్యూస్):**

పేదలకు బియ్యం సక్రమంగా అందేలా చూడాలని తాసిల్దార్ శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో గురువారం రెవెన్యూ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించినారు. రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ గురించి కార్డు హోల్డర్లను ఇబ్బందులకు గురి చేయకుండా ఈ కేవైసీ మిషన్ ద్వారా మీ సేవకు ఏ ఒక్క కార్డు హోల్డర్ ని పంపకూడదని మీ దగ్గర ఉన్న ఈపాస్ మెషిన్ ద్వారానే ఈ కేవైసీ చేయలని ఒకవేళ ఏదైనా కుటుంబ సభ్యులకి వేలిముద్ర పడకపోయినచో తమ రేషన్ షాపులో ఉన్న ఐఆర్ఐఎస్ యంత్రం ద్వారా ఈ కేవైసీ చేయవలెనని డీలర్లను ఆదేశించారు. పేదలకు చేరవలసిన బియ్యాన్ని సక్రమంగా 1వ తేదీ నుండి 15వ తారీఖు వరకు సరైన సమయంలో ఇవ్వాలన్నారు. పేదలకు చేరవలసిన బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తదనంతరం రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో నూతన డిప్యూటీ తాసిల్దార్ వంశి రాజును సన్మానించారు. ఆర్ఐ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య, డీలర్ల సంఘం అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి జాంగిర్, వివిధ గ్రామాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో హ్యాండ్లూమ్ టెక్నాలజీని స్థాపించండి



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం న్యూస్) :** చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని తెలంగాణలో స్థాపించాలని కేంద్ర జౌళి టెక్స్ టైల్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ని, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ తో కలిసి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి విన్నవించారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో భేటీ అయి చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ఇక్కత్ డిజైన్లకు ప్రసిద్ధి అని, మార్కెట్లో అసలు ఇక్కత్ చీరలు 8000 రూ. ధర ఉంటుందని కానీ ప్రింటెడ్ ఇక్కత్ చీరలు కేవలం 300 రూపాయలకే లభించడంతో, చేనేత కార్మికుల జీవనోపాధి మీద తీవ్ర ప్రభావం పడుతుందని, మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి నేతన్న లకు భరోసా కల్పించడానికి ప్రింటెడ్ చీరల ఉత్పత్తి మరియు విక్రయాల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టి విధించినప్పటి నుండి నేతన్నలు అదనపు ఆర్థిక భారం తో ఇబ్బంది పడుతున్నారని కాబట్టి చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని తొలగించాలని ఆమె కోరారు. అదేవిధంగా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఇక్కత్ కళకు, గద్వాల్ చీరలకు, వరంగల్ దుర్రీల ను ఉత్పత్తి చేసే అసాధారణ కళ తెలంగాణ నేతన్నల సొంతమని, కాబట్టి తెలంగాణలో పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. అనంతరం భోగ శ్రావణి పోచంపల్లి శాలువాతో మంత్రికి సన్మా నించగా, ఆయన ఆసక్తిగా గమనిస్తూ, తెలంగాణ వచ్చినప్పుడు తప్పకుండా పోచంపల్లిని సందర్శిస్తానని, అదేవిధంగా విన్నపాల మీద తగు చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.

# ఎస్సి వర్గీకరణపై సుప్రీం తీర్పుపై అసెంబ్లీలో మాట్లాడిన 'కవ్వంపల్లి'



**కరీంనగర్, ఆగస్టు 1(నినాదం న్యూస్):** దొర అహంకారానికి నిదర్శనమే పెద్ద దొర కేసీఆర్ సభకు రాకపోవడం .చిన్న దొరలు కేటీఆర్ ,హరీష్ రావు లు మాదిగలు మాట్లాడితే మేము వినాల అని ఈరోజు వాకౌట్ చేశారు.సిఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క ప్రతిపక్ష నేతగా ఉంటాడా అని ప్రతిపక్ష నాయకుడిగా లేకుండా చేశారు. 1994,జూలై 7 న మాదిగ దండోరా నిర్వహించి మాదిగ అని చెప్పుకునేలా చేశారు.చంచల్ గుడా జైల్లో ఉన్న రేవంత్ రెడ్డి ని బిడ్డ పెళ్లికి కూడా పోనివ్వని పరిస్థితి.మా ముఖ్యమంత్రి సుప్రింకోర్టు లో 7 జడ్జెస్ బెంచ్ తీర్పుకు వెళ్ళండి అని దామోదర రాజనర్సింహ అధ్యక్షతన మంచి అడ్వకెట్ ను పెట్టి మా వాదనలు వినిపించారని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మా మాదిగల పక్షపాతి రేవంత్ రెడ్డికి మాదిగల ప్రజల పక్షాన ధన్యవాదాలు. అడ్వకెట్ జనరల్ ను పిలిపించి 3 గంటలు వారితో మాట్లాడు మమ్మల్ని పంపించారు. మాదిగ వర్గీకరణపై మాట్లాడకుండా అడ్డుకుం టున్న బిఆరెస్ నాయకుల ఇళ్ల ముందు మాదిగలంత చావు డప్పు కొట్టాలని మాదిగలకు పిలుపునిస్తున్నా తెలంగాణ వస్తె మాదిగ బతుకులు బాగుపడతాయనీ ఆశించాం. ఉద్యమంలో డప్పు కొట్టింది మాదిగ..దరువు వేసింది మాదిగ మీ క్యాబినెట్ లో ఒక్క మాదిగ మంత్రి అయినా ఉన్నారా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, దళితున్ని స్పీకర్ నీ చేశారు,మాదిగ బిడ్డ దామోదర్ రాజనర్సింహ మంత్రి నీ, విప్ కూడా మా బిడ్డ ఉన్నారు.మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షంగా ఉండి గెలిపించారు ఇందిరమ్మ అప్పటి నుండి మాదిగలు కాంగ్రెస్ కి అండగా ఉంటారు.ఎస్సి వర్గీకరణ కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు తెలియజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి**



**జగిత్యాల, ఆగష్టు 01(నినాదం న్యూస్ ):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో 7వ వార్డు స్పెషల్ డ్రైవ్ కింద మురికి కాలువలు, నాలా పనులను పరిశలించారు.పట్టణ మున్సిపల్ అధికారులు పట్టణంలో అన్ని వార్డుల్లో డ్రైనేజీలు, ఖాళీ స్థలంలో చెత్త చెదారం, శుభ్రపరిచి ప్రజలు ప్లాస్టిక్ కవర్లు నివారించాలని, బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టాలని మున్సిపల్ అధికారులు సంన్వయంతో పని చేసి సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చని పేర్కొన్నారు. వర్షం నీరు నిల్వ ఉన్నచోట ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ పల్లెపు రేణుక మొగిలి, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



**కోరుట్ల, ఆగష్టు 01 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచినందుకు నిరసనగా కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద ధర్నా చేసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన టిఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా కోరుట్ల టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మోసం చేసిందంటూ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మహిళలను అవమానించినట్లుగా ఉందని వెంటనే తెలంగాణ మహిళలందరికీ సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ సర్పంచులు దారిశెట్టి రాజేష్, అంజయ్య, సందయ్య, నాయకులు ఫయుం, సంగెం వెంకట్రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్లో అల్ఫోర్స్ విద్యార్థులకు నగదు బహుమతులు



**కరీంనగర్, ఆగస్టు 1(నినాదం న్యూస్ ):** సామాజిక అవగాహన విద్యార్థులకు చాలా అవసరమని వివిధ విషయాల పట్ల పట్టు సాధించవచ్చని తద్వారా ముందంజలో ఉండగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులకు అంతర్జాతీయ జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్ మెడల్స్ నగదు బహుమతులు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పోటీపరిక్షల గూర్చి కనీస అవగాహన ఉండాలని తద్వారా వారికి సమాజంలో సముచిత స్థానంతో గుర్తింపు లభిస్తుందని చెప్పారు. అదే కోణంలో గతఏడాది సెప్టెంబర్లో ప్రముఖ పోటీ పరిక్షల సంస్థ అయిన యస్ఓయఫ్ వారు నిర్వహించినటువంటి జనరల్ నాలెడ్జ్ మరియు సోషల్ ఒలంపియాడ్లో చాలా అద్భుతమైన ప్రదర్శన కనబరచడంతో నగదు బహుమతులను సాధించుకున్నారని చెప్పారు. డి. స్తుతి, 8వ తరగతి, రూ?500 నగదు బహుమతి, బి. యశ్వంత్ క్రిష్ణ 9వ తరగతి రూ 500 నగదు బహుమతి, మాజ్ హుసేన్, 9వ తరగతి 500 నగదు బహుమతి బి. కార్తికేయ, 5వ తరగతి అంతర్జాతీయ సోషల్టీన్ ఒలంపియాడ్లో 500 నగదు బహుమతులు గెలుపొందారని చెప్పారు. అత్యుత్తమ బహుమతులు సాధించడం పట్ల విజేతలకు పుష్పగుచ్చాలతో పాటు ప్రశంస పత్రాలను అందచేసి భవిష్యత్లో మరిన్ని ఆదర్శనీయమైన ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి





**పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు.**

**జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలి.**

**ప్రముఖ మోటివేటర్ వి నూతన్ కుమార్.**

**వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు.**

**జమ్మికుంట,ఆగస్టు 1(నినాదం న్యూస్):** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని మనకంటూ ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని ఆ గమ్యం చేరేవరకు నిరంతరం శ్రమిస్తూ మంచి మార్కులు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరిగేలా పలు సూచనలు సలహాలు చెబుతూ మోటివేషన్ చేసిన ప్రముఖ మోటివేటర్ వి నూతన్ కుమార్. జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షుడు లంకెలపల్లి శరత్ కుమార్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట, మండలంలోని కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించడం జరిగింది. మోటివేటర్ వి నూతన్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంగా చదువుకోవాలని పదో తరగతి చదివిన తర్వాత మీ పయనం ఎటువైపు పోవాలని అనుకుంటున్నారో దానిని దృష్టిలో పెట్టుకొని ఇంటర్మీడియట్ లో సరైన సబ్జెక్టును ఎంచుకొని మీ గమ్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షా సమయంలో భయాన్ని విడాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా విని అర్థం చేసుకోవాలని అర్థం కాకుంటే మరల బోధించమని విద్యార్థులు ఉపాధ్యాయులను అడగాలని తెలిపారు. మీరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం చేరేవరకు అలుపెరుగని పోరాటం చేయాలని మిమ్మల్ని నమ్ముకున్న మీ కుటుంబ సభ్యులకు మీ తల్లిదండ్రులకు మీరు మంచి గుర్తింపు తీసుకొని రావాలంటే ఇప్పటినుండి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా పయనించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఏకగ్రత చాలా అవసరమని పదవ తరగతి విద్యార్థులు ముఖ్యంగా మొబైల్ వాడకాన్ని తగ్గించుకోవాలని వీలైనంతవరకు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని వారికి గుర్తించారు. పిల్లల తల్లిదండ్రులు కూడా విద్యార్థుల ఇష్టాన్ని గుర్తించి దానికి అనుగుణంగా వారిని తీర్చిదిద్దాలని వారికి ఆ స్వేచ్ఛను కల్పించాలని ఆయన తెలిపారు. మోటివేటర్ చెప్పిన వ్యాఖ్యలను విద్యార్థులు శ్రద్ధగా విని తాము మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్తామని తెలిపారు.కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు లంకలపల్లి శరత్ కుమార్ ప్రధాన కార్యదర్శి కాసం నాగరాజు అడిషనల్ సెక్రటరీ యాద శ్రీధర్ మాజీ అధ్యక్షులు అయిత సుధాకర్ తోపాటు వాసవి క్లబ్ సభ్యులు గుడివాడ వెంకట సతీష్ తాడిశెట్టి వెంకటేశ్వర్లు కొండ్ల నాగేష్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలపై అనుచిత వాఖ్యలను ఖండిస్తూ ఆందోళన

**తెలంగాణ చౌక్లో బీఆర్ఎస్ మహిళ కార్పోరేటర్లు, శ్రేణుల నిరసన.**

**నిరసన వ్యక్తం చేసిన నగర మేయర్ సునీల్ రావు.**



**కరీంనగర్, ఆగస్టు 1(నినాదం న్యూస్ ):** శాసనసభ సభ్యుల అభిప్రాయలను గౌరవించి సభను నడిపించడం సమాజానికి గౌరవ ప్రదం అని బీఆర్ఎస్ పార్టీ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ మహిళపట్ల ఎమ్మెల్యే పట్ల చేసిన అనుచిత వాఖ్యలకు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కరీంనగర్లో ఆంధోళన చేపట్టారు. నగరంలోని తెలంగాణ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ మహిళ కార్పోరేటర్లు, కార్పోరేటర్లు నాయకులు మేయర్ యాదగిరి సునీల్రావు,నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆద్వర్యంలో ధర్నా చేపట్టారు. సీఎం చిత్రపటం చూపిస్తూ, డౌన్ డౌన్ అంటూ నినాధాలు చేశారు. నిండు సభలో పార్టీ సీనియర్ మహిళ ఎమ్మెల్యే పట్ల చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తూ,నిరసన వ్యక్తం చేశారు. మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, విభిన్న పార్టీలు సభ్యుల బిన్నాభిప్రాయాలు సభలో ఉండటం సహజమని... తెలంగాణ శాసనసభకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. అసెంబ్లీ సమావేశాలు హుందాతనంతో సజావుగా నడిస్తేనే గౌరవ ప్రదంగా ఉంటుందన్నారు. అలాంటి సభలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ ఎమ్మెల్యే పట్ల అనుచిత వాఖ్యలను చేయడం శోచనీయమని వారి పై చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మహిళ ఎమ్మెల్యే పై చేసిన వాఖ్యలను వెంటనె ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా నాలుగున్నర సంవత్సరాల పాటు శాసనసభ సమావేశాలు జరగాలి కాబట్టి రాబోయే రోజుల్లో సభలో మహిళలను చులకన బావంతో చిన్న చూపు చూడకుండ సభను నడిపించాలని సూచించారు. ప్రతి నిండు సభను గౌరవప్రదంగా నడిపిస్తూ, మహిళలను గౌరవించాలని అన్నారు. ఇలాంటి వాఖ్యలు మహిళ ఎమ్మెల్యే పై చేయడం సమాజానికి మంచిది కాదని చేసిన వాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్లు, మహిళ కార్పోరేటర్లు, మహిళ నాయకులు, కార్షకర్తలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం..

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్**



**కరీంనగర్, ఆగస్టు 1(నినాదం న్యూస్ ):** కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలోని ఓపెన్ జిమ్ హై మాస్ట్ లైట్స్ పనులకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ రూరల్ మరియు కొత్తపల్లి మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, రూరల్ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుర్శేడ్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రూరల్ ఉపాధ్యక్షులు పాలకుర్తి లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కాశిపాక మురళీకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ గాజుల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, గాజుల లచ్చయ్య, గాజుల శివ, పూదరి వెంకట స్వామి, మాజీ ఎంపీటీసీ కిషన్, న్యాత మల్లేశం, వేముల రామచంద్రం, న్యాత శ్రీధర్, రవీందర్, దాసరి తిరుపతి గౌడ్, గట్టయ్య, కాల్వ ఆంజనేయులు, పూదరి కర్ణాకర్ గౌడ్, బుర్ర మహేష్ గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, మహేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పారమితలో ప్రపంచ స్కాట్ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 1(నినాదం న్యూస్ ):** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఈరోజు ప్రపంచ స్కాట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు రాబర్ట్ బాడెన్ పావెల్ చిత్రపటానికి పూలమాలను సమర్పించి స్కౌట్స్ జెండా ని ఎగుర వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవ సంస్థ. సమాజ సేవ కొరకు సిద్ధంగా ఉంటాము అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది, కావున ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ మరియు విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇనుగంటి ప్రసాదరావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రపంచ స్కాట్ స్కార్ఫ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వియుయం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, స్కౌట్స్ గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ శ్రీను నాయక్ లు పాల్గొన్నారు.

## జీవితాన్ని నాశనం చేసేది డ్రగ్

**డ్రగ్స్ తో జీవితాలు చిన్న బిన్నం: జమ్మికుంట రూరల్ సీఐ కిశోర్**



జమ్మికుంట, ఆగస్టు 1(నినాదం న్యూస్): జీవితాన్ని నాశనం చేసేది డ్రగ్ అని, యువత ఆ చెడు వ్యసనానికి దూరంగా ఉండాలని జమ్మికుంట రూరల్ సీఐ కోరె కిశోర్ సూచించారు. వీణవంక మండలకేంద్రంలోని జూనియర్ కాలేజీలో గురువారం ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. సీఐ కిషోర్ మాట్లాడుతూ 18 నుంచి 25 ఏండ్లున్న యువకులు ఎక్కువగా గంజాయి తీసుకుంటూ పట్టుబడుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యసనానికి అలవాటు పడడం వల్ల ఒక మనిషి ప్రవర్తన మూడు నెలల్లో మారిపోతుందని వివరించారు. దాని ద్వారా అతని చుట్టు పక్కల ఉండే తోటి మిత్రులు, గ్రామ ప్రజలతో అసభ్యంగా ప్రవర్తిస్తారని చెప్పారు. లేనిపోని విషయంలో తలదూర్చడం ప్రతి విషయంలో గొడవలకు వెళ్లడం లాంటివి చేస్తుంటారని తెలిపారు. వీరు రాత్రి 9 నుండి 11 గంటల వరకు తిరుగుంటారని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో వీరిపై ప్రత్యేక నిఘా పెట్టనున్నట్టు వెల్లడించారు. వీరిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి వ్యక్తులు మీకు ఎక్కడైనా అనుమానస్పదంగా కనిపిస్తే నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ టార్గెట్ సాధన దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తోట తిరుపతి, కళాశాల యజమాన్యం, విద్యార్థినీ విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుతో సంబరాలు.

**మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం.**

**మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే వర్గీకరణ.**

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్.**



**జమ్మికుంట, ఆగస్టు 1(నినాదం న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ న్యాయ సమ్మతమని గురువారం సుప్రీంకోర్టులో ఏడుగురు న్యాయమూర్తుల డివిజన్ బెంచ్ చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిన సందర్భంగా హుజరాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నాయకులందరూ హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరు పుకున్నారు.ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఫాలాభిషేకం చేసి అనంతరం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరికైనా షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణను సుప్రీంకోర్టు సమర్పిస్తూ రాష్ట్రాలకు అధికారాన్ని అప్పగించడం చారిత్రాత్మక విజయమని హర్షం వ్యక్తం చేశారు. దీని వల్ల ఎస్సీల్లోని అన్ని కులాల వారికి సమాన న్యాయం దక్కుతుందని వివరించారు. మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా మాదిగ జాతి అభివృద్ధికి దోహదపడే వర్గీకరణ కోసం నిరంతరంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఉద్యమాన్ని కొనసాగించారని గుర్తుచేశారు. ఉద్యమంలో అమరులైన మాదిగ వీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని చెప్పారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంతోషం వ్యక్తం చేశారు.కళాకారులు పాటల ద్వారా అలరించారు. కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్ , తునికి వసంత్, వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, పీవీ హుజురాబాద్ జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ భీమోజు సదానందం, సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట రాజం, వేల్పుల ప్రభాకర్, రాం రాజేశ్వర్, కనకం వెంకటస్వామి, మోరే సతీష్, బొడ్డు ఐలయ్య, కలవల మల్లయ్య, బొడిగ మల్లయ్య , బత్తుల రాజలింగం, తునికి సమ్మయ్య, రొంటాల సుమన్ , ఎర్ర శ్రీనివాస్, మిడిదొడ్డి శ్రీనివాస్, ఎర్ర శ్రీధర్, రొంటాల రాజ్ కుమార్, కలవల సంపత్, రాం సారయ్య, మొలుగూరి మొగిలయ్య , రాచపల్లి ఎల్లయ్య, బత్తుల సమ్మయ్య , తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**



**జగిత్యాల, ఆగష్టు 1(నినాదం న్యూస్):** తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని మునిసిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. జగిత్యాల పట్టణంలోని 8 వ వార్డులో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ను వార్డు కౌన్సిలర్ వారణాసి మల్లవ్వ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి ప్రారంభించారు.మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బిడ్డ శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు దోహదపడతాయని అన్నారు.ప్రసవం జరిగిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలు బిడ్డ వ్యాధినిరోధక శక్తి పెరుగుద లకు దోహదపడుతుందని ఆమె తెలిపారు.ఆరునెలల వరకు తల్లిపాలనే ఆహారంగా ఇస్తే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని ఆమె వివరించారు.తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణులు, బాలింతల విషయంలో అంగన్వాడీ కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూ ఓనరేశ్, ఐసిడిఎస్ కవిత రాణి,అంగన్వాడి టీచర్లు జ్యోత్స్న, పాల్గోన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు శుభసూచకం...

**టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య.**



**కోరుట్ల, ఆగస్ట్ 01 (నినాదం న్యూస్):** ఎస్సీ,ఎస్టీల వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు శుభసూచకమని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య హర్షం వ్యక్తం చేశారు. కోరుట్ల పట్టణంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో అంజయ్య మాట్లాడుతూ గత మూడు శతాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ పై అనేకమంది తమ ప్రాణాల్ని. సైతం లెక్కచేయ కుండా పోరాటం చేసిన ఫలితం ఈరోజు దక్కిందన్నారు. ఏదేమైనా ఈ రోజు సుప్రీంకోర్టు తీర్పును మనమంద రము మనస్ఫూర్తిగా ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వాలు ఈ వర్గీకరణ కార్యక్రమం ఎంత త్వరగా చేపడితే అంత మంచిదని ఎస్సీ, ఎస్టీలలో ఉన్నటువంటి ఉప కులాలలో ఉన్న సామాన్య ప్రజలకు సైతం దీని యొక్క ఫలితం అందుతుందని, ముఖ్యంగా విద్య, ఉద్యోగలతో పాటు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో లాభం కలుగుతుందన్నారు. రాజకీయపరంగా ఎస్సీలలో ఉన్న 59 ఉప కులాలకు జనాభా దామాషా ప్రకారం వాటి ఫలాలు అందుతాయని అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ ఆనంద్, వినోద్ అజయ్ రాజం ప్రణీత్, బర్ల సుధీర్, తుకారం, పేర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు: ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, ఆగస్ట్ 01 (నినాదం న్యూస్):** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఆగస్టు 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం

**మొదటిపేజీ తరువాయి**

కాగా..వర్గీకరణపై 2 దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కకుపెట్టింది. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈమేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం పక్కనబెట్టింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. తాజా తీర్పును అనుసరించి ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది. వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు పైకి రాలేక పోతున్నారు. ఒక కులంలో ఉపవర్గాలు చేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుంది. అందుకే 2004 నాటి ఈవీ చిన్నయ్య తీర్పును మేం వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రాలు ఉపవర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం' అని సీజేఐ ధర్మాసనం స్పష్టంచేసింది. అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు రిజర్వ్‌డ్ కేటగిరీలో రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని కోర్టు వెల్లడిరచింది. ధర్మాసనంలో దీనికి అనుకూలంగా ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు చెప్పగా.. జస్టిస్ బేలా ఎం.త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అయితే, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చెల్లదంటూ పంజాబ్, హరియాణా హైకోర్టు 2010లో తీర్పు వెలువరించింది. ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని హైకోర్టు అభిప్రాయపడిరది. షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దాన్నే పంజాబ్, హరియాణా తమ ఉత్తర్వులో హైకోర్టు ప్రస్తావించింది. దీంతో, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కూడా ఇందులో వ్యాజ్యదారుగా ఉన్నారు. ఈ పిటిషన్లను విచారించిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలో విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకొనేలా రాష్ట్రాలకు అనుమతినిస్తూ గురువారం కీలక తీర్పు వెలువరించింది. విచారణ సమయంలో కేంద్రం కూడా ఎస్సీ,ఎస్టీలో ఉపవర్గీకరణను సమర్థించింది. ఈ నేపథ్యంలో ఢల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ విజయం కోసమే 30 ఏండ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉద్యమాలను దెబ్బతీసే కుట్రలు ఎన్నో జరిగాయని విమర్శించారు. అయినా సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించామని తెలిపారు. 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడిలో వర్గీకరణ ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు పోరాడామని అన్నారు. న్యాయం కోసం ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచిన వారందరికీ ఈ విజయం అంకితం ఇస్తున్నామన్నారు. ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు కూడా సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్గీకరణకు జనాభా లెక్కలతో పనిలేదని చెప్పారు. వర్గీకరణ కోసం ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారని చెప్పారు. అనుకూల తీర్పునిచ్చిన జడ్జిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబర్ 5న చెప్పానని గుర్తుచేశారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు.. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ.. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ పేర్కొన్నారు. కోటాలో సబ్‌కోటాపై సుదీర్ఘకాలంగా కోర్టులో కేసులు ఉన్నాయి.. ఈ క్రమంలో ఉవవర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ సుప్రీంను ఆశ్రయించింది.. పంజాబ్ ప్రభుత్వం సైతం వర్గీకరణపై సుప్రీంలో కేసు వేసింది.. ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంలో 3 రోజులు సుదీర్ఘ వాదనలు సైతం జరిగాయి. ఇదిలాఉంటే.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు హైదరాబాద్ మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ సైతం వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీం కోర్టులో కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నాడు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.



# కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు

**మొదటిపేజీ తరువాయి**

ప్రభాకర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమిర్‌ఖాన్‌ల పేర్లను మరోమారు రెకమండ్ చచేస్తూ గవర్నర్‌కు తీర్మానం పంపాలని కేబినేట్ నిర్ణయించింది. అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడిరచారు. గౌరవెల్లి ప్రాజెక్టు పెండిరగ్ పనులు పూర్తి చేయడానికి రూ.437 కోట్లు విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో శుక్రవారం జాబ్ క్యాలెండర్ ప్రకటించ బోతున్నట్లు వెల్లడిరచారు. ఎన్నికల మేనిఫెస్టోలని అంశాలను తప్పక నెరవేరుస్తాం అన్నారు. క్రీడాకారులు ఈషాసింగ్, నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల చొప్పున హైదరాబాద్‌లో ఇంటి స్థలం, నిఖత్ జరీన్, సిరాజ్‌కు గ్రూప్`1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. విధుల్లో చనిపోయిన రాజీవ్ రతన్ కుమారుడికి మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం, మరో అధికారి మురళి కుమారుడికి గ్రూప్`1 ఉద్యోగం ఇవ్వనున్నట్లు వెల్లడిరచారు. ఇద్దరు ఎమ్మెల్సీల నియామకంపై గవర్నర్‌కు మళ్లీ ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించాం. కోదండరాం రెడ్డి, అమీర్ ఖాన్ పేర్లను మరోసారి గవర్నర్‌కు పంపిస్తాం. నిజాం చక్కెర పరిశ్రమ పునరుద్ధరణకు, హైదరాబాద్‌లో మూసీ సుందరీకరణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్ జంట జలాశయాలకు తరలిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాల రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రేషన్ కార్డుల జారీ విధివిధానాల సబ్ కమిటీ ఏర్పాటు కానుంది. రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విడివిడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.జీహెచ్‌ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క వ్యవహరించనున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్‌ను కేబినేట్ ఆమోదించింది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 2వ తేదీన అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కేరళలో వయనాడ్‌లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినేట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరపున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీతో పాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌తో హెల్త్ కార్డులను జారీ చేయాలని కేబినేట్ చర్చించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసేందుకు రెవెన్యూ శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రితో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. త్వరలోనే అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ప్రకటించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కుడి, ఎడమ కాల్వలు పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దాదాపు రెండు వేల ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అవసరమయ్యే నిధులతో సవరణ అంచనాలను రూపొందించాలని నిర్ణయం తీసుకుంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. రెండో విడతగా చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. అవసరమైతే ఇథనాల్, విద్యుత్తు ఉత్పత్తికి అక్కడి ఫ్యాక్టరీల్లో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చర్చించింది. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి ఆ బాధ్యతలు అప్పగిం చింది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని శామీర్‌పేట చెరువు నింపి, అక్కడి నుంచి హైదరాబాద్‌లో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు తరలించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 15 టీఎంసీలను తరలించి, అందులో 10 టీఎంసీలతో చెరువులు నింపి, మిగతా నీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం

**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్**
**సొంత చెల్లెలు జైలులో ఉన్నా ఇక్కడ రాజకీయం**
**వారిని నమ్ముకుంటే అంతే సంగతులు...**
**సబిత, సునీతలకు సిఎం సుతిమెత్తని హెచ్చరిక**
**పరోక్షంగా బిఆర్ఎస్ వీడాలని సూచన**

హైదరాబాద్:
అక్కలను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ రాజకీయ చేస్తోందని.. సభను స్తంభింప చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిని సొంత అక్కలుగానేభావించానని.. ఓ అక్క తనను నడి బజారులో వదిలేసినా ఏం అనలేదని అన్నారు. మరో అక్క కోసం ఎన్నికల ప్రచారానికి వెళ్లానని.. అప్పటి కేసుల్లో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నట్లు చెప్పారు. ప్రచారానికి వచ్చిన తమ్ముడిపై కేసులు ఎత్తేయాలని ఎప్పుడైనా చెప్పారా.? అంటూ సీఎం ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మొద్దని ఆ అక్కలకు చెబుతున్నట్లు పేర్కొన్నారు. 'పార్టీని వదిలి వెళ్లిన వారిలో ఒకరు మహిళా కమిషన్ చైర్మన్ పదవి తెచ్చుకున్నారు. అయితే ఇప్పుడు ఇద్దరు ఎమ్మెల్యేలు అయ్యారు. నన్ను నమ్ముకున్న ఇద్దరు అక్కలు మంత్రులై ముందు వరుసలో ఉన్నారు. ఇక ఆ తమ్ముడిని నమ్ముకున్న అక్కల పరిస్థితి ఎలా ఉందో అంతా చూస్తున్నారు. మీరు నమ్ముకున్న వ్యక్తి సొంత చెల్లెలే తీహాడ్ జైలులో ఉన్నారు.' అంటూ సీఎం వ్యాఖ్యానించారు. తన కుటుంబ సభ్యురాలు, ఆదివాసీ బిడ్డ సీతక్కను ఎంతో అవమానకరంగా మాట్లాడారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెను అవమానించేలా సోషల్ మీడియాలో మీమ్స్ పెట్టారని.. ఇదేనా మీ నీతి అంటూ ప్రశ్నించారు. తాను మహిళలను గౌరవిస్తానని.. నన్ను నమ్ముకున్న అక్కలు మంత్రులయ్యారని అన్నారు. దళితుడైన స్పీకర్ ముందు కింద కూర్చోవడం ఇష్టం లేకే కేసీఆర్ సభకు రాలేదని ధ్వజమెత్తారు. ఈ తమ్ముడిని నమ్ముకున్న అక్కలు మంత్రులు అయ్యారని అన్నారు. దిక్కుమాలిన తమ్ముడిని నమ్ముకున్న మీరు ఏమయ్యారని సునీతా, సబితా ఇంద్రారెడ్డికి హితవు పలికారు.

# ముచ్చర్లలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ

**మొదటిపేజీ తరువాయి**

మంచి ఆశయంతో స్కిల్ సెంటర్లను రూపొందిస్తామన్నారు. యువతను గొప్ప మానవ వనరులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఎస్సీ, ఎస్టీ యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తామన్న మంత్రి శ్రీధర్ బాబు... ప్రతి జిల్లాలో కూడా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. వృత్తి పరంగా కూడా కోర్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిరుద్యోగుల స్కిల్ ను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దాదాపు 40 వేల ఉద్యోగాలను భర్తీచేశామన్నారు. ఈ మేరకు స్పీకర్ ముందు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ బిల్లును శాసనసభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. అనంతరం సభ శుక్రవారానికి వాయిదా పడింది.అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. దీని ద్వారా రాబోయే రోజుల్లో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. శాసనసభలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లును మంత్రి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2లక్షల ఉద్యోగాలు కల్పించినా.. మరో 20 లక్షల మంది ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ప్రభుత్వ పరంగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదు. గ్రాడ్యుయేట్లలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు కొరవడ్డాయి. వారిలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామిక వేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించాం. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నాం. అన్ని కోర్సులు 50 శాతం ప్రాక్టికల్ కాంపోనెంట్ కలిగి ఉంటాయి. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ఉపాధి కల్పిస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల స్థాపనకు ఊతమిస్తుంది. 2024`25 సంవత్సరంలో 2వేల మంది విద్యార్థులకు.. వచ్చే ఏడాది 10వేల మందికి శిక్షణ ఇస్తాం. ముచ్చర్లలో స్కిల్ వర్సిటీ కోసం శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నాం అని మంత్రి తెలిపారు.

## యువత నైపుణ్యాభివృద్ధికే స్కిల్ యూనివర్సిటీ

**యూనివర్సిటీలో కోర్సులకు గుర్తింపు**
**ఫీజరియంబర్స్‌మెంట్‌తో సామాన్యులకు చోటు**
**కంప్యూటర్లు ప్రవేశ పెట్టి యువతకు దారి చూపిన రాజీవ్**
**అసెంబ్లీలో చర్చ సందర్భంగా సిఎం రేవంత్ వెల్లడి**

యువత నైపుణ్యాభివృద్దికే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. యువతకు నిపుణులతో స్కిల్స్ కల్పించి వారిని ప్రపంచంతో పోటీపడేలా చేస్తామని అన్నారు. అసెంబ్లీలో స్కిల్ యూనివర్శిటీ బిల్లుపై సిఎం మాట్లాడారు. ప్రపంచంలో నైపుణ్యం ఉన్నవారి కొరత ఉందని.. వృత్తి నైపుణ్యం లేకపోవడం వల్ల నిరుద్యోగం పెరుగుతోందన్నారు. అందుకే అందరికీ అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. వీరికి ఫీజులు కూడా తక్కువేనని, కనీసంగా ఏడాదికి 50వేలు నిర్ధారించారని అన్నారు. అసవరమైతే ఫీజు రియంబర్స్‌మెంట్ ద్వారా ఆదుకుంటామని అన్నారు. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధికి రాజీవ్ గాంధీ కారణమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకొచ్చి.. వ్యవసాయం, విద్యకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారని.. ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్సహించారన్నారు. రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో ఐటీ రంగ అభివృద్ధికి ఆనాడు రాజీవ్ గాంధీ పునాదులు వేశారని..ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా మన విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. యంగ్ ఇండియా పత్రిక మహాత్మాగాంధీ మొదలు పెట్టారు.
మహాత్మాగాంధీ స్ఫూర్తితో యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నామని.. లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పించడమే స్కిల్స్ యూనివర్సిటీ ఉద్దేశమని ప్రకటించారు. స్కిల్స్ 17 కోర్సులను యూనివర్శిటీలో ప్రవేశపెట్టనున్నామని.. స్కిల్స్ యూనివర్సిటీలో కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్స్ అందిస్తామన్నారు. ఈ సంవత్సరం 6కోర్సులకు రెండువేల మందికి అడ్మిషన్స్ కు అవకాశం ఇస్తున్నామని.. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేందుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. భవిష్యత్ లో జిల్లాల్లోనూ కళాశాలలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. బీఆరెస్ నేతలకు రాజకీయ ప్రయోజనం తప్ప.. ప్రజల ప్రయోజనం పట్టదు..రైతు రుణమాఫీపై చర్చ జరగకూడదని బీఆరెస్ నేతలు ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారు. స్కిల్స్ యూనివర్సిటీపై చర్చ జరగకూడదని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఉద్దండులైన న్యాయవాదుల తో వాదించేలా కృషి చేశామని.. దళిత బిడ్డలు సంతోషపడే రోజు వస్తే నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. కానీ ప్రధాన ప్రతిపక్షం వాకౌట్ చేసి వెళ్లిపోయారు.. అందుకే వాళ్ల నుంచి ఏమైనా ఆశిస్తే.. కుక్క తోక పట్టుకుని గోదారి ఈదినట్టేనన్నారు. వాళ్లకు దేవుడు జ్ఞానం ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నాం

అప్పుడు నాతో పాటు సంపత్‌కుమార్‌ను సభ నుంచి బహిష్కరించారు. గత ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ అంశంపై ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పింది. అలా తీసుకెళ్లకుండా మాదిగ సోదరులను మోసం చేశారు. డిసెంబర్ 3, 2023న ప్రజాప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచన మేరకు మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో శాసనసభ్యులు, అడ్వొకేట్ జనరల్ ను దిల్లీకి పంపించాం. న్యాయ కోవిదులతో చర్చించి వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనను కాంగ్రెస్ ప్రభుత్వం వినిపించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు అనుకూలమైన తీర్పు ఇచ్చింది. సుప్రీం రాజ్యాంగ ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. దేశంలోనే అందరికంటే ముందు భాగాన నిలబడి ఏబీసీడీ వర్గీకరణ చేసే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణను అమలు చేస్తాం. దీనికి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగ సోదరులకు న్యాయం చేస్తాం. మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు సంపూర్ణంగా సహకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నాను అని సీఎం కోరారు. ఎస్సీ వర్గీకరణకు మాదిగ, మాల ఉప కులాలకు వర్గీకరణకు వాయిదా తీర్మానం ఇస్తే గత ప్రభుత్వం సంపత్ కుమార్‌ను సస్పెండ్ చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

### స్కిల్ వర్సిటీ ద్వారా

## 2లక్షల ఉద్యోగాలు భర్తీ

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2 లక్షల ఉద్యోగాలు కల్పించినా.. మరో 20 లక్షల మంది ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ప్రభుత్వ పరంగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదు. గ్రాడ్యుయేట్లలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు కొరవడ్డాయి. వారిలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామిక వేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించాం. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నాం అని అన్నారు. విదేశాలకు వెళుతున్న విద్యార్థులు సరైన స్కిల్స్ లేకపోవడంతో రాణించలేకపోతున్నారని, అది గమనించి సిఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారని అన్నారు.



అన్ని కోర్సులు 50 శాతం ప్రాక్టికల్ కాంపోనెంట్ కలిగి ఉంటాయి. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ఉపాధి కల్పిస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల స్థాపనకు ఊతమిస్తుంది. 2024`25 సంవత్సరంలో 2వేల మంది విద్యార్థులకు.. వచ్చే ఏడాది 10వేల మందికి శిక్షణ ఇస్తాం. ముచ్చర్లలో స్కిల్ వర్సిటీ కోసం శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నాం అని మంత్రి తెలిపారు. నిరుద్యోగులు, యువతలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామికవేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించామని.. రాష్ట్రంలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో 4 వేల ఎకరాల్లో నగరం రూపుదాలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడారు. రాజధానిలో మరో నూతన నగరం నిర్మిస్తామని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఇలా 3 నగరాలున్నాయని.. ముచ్చర్ల నాలుగో నగరంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. అక్కడ ఆరోగ్య, క్రీడా హబ్స్‌తో పాటుగా.. మెట్రోతో అనుసంధానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకూ పలు రంగాలపై నూతన విధానాలు రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఏర్పాటు చేసే నగరంలో వైద్య సేవల నుంచి ఉపాధి వరకూ అన్నీ లభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు.మరోవైపు, తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గురువారం బీఆర్ఎస్ నేతలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి అసెంబ్లీలో బుధవారం మహిళలపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఓ వైపు ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెడుతున్నా.. ఇంకోవైపు బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. అటు, బుధవారం నాటి అంశంపై మాట్లాడేందుకు అవకాశం అడిగిన బీఆర్ఎస్ మహిళా నేతల విజ్ఞప్తిని స్పీకర్ తిరస్కరించారు.

## మహిళలను అవమానించిన సిఎం రేవంత్

ఈ మేరకు గురువారం ఓ ప్రకటనను విడుదల చేశారు. నిండు శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారని... వారి ప్రవర్తన తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. వెంటనే మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి సీఎం, డిప్యూటీ సీఎంలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ఇద్దరూ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా అని చెప్పుకొచ్చారు. ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేసే గుణం వారిదన్నారు. అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదు మొత్తం మహిళలపై వారికున్న చులకన భావాన్ని తెలియజేస్తోందన్నారు. కచ్చితంగా మహిళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని.. వారికి సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు మహిళ సభ్యులపై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు కేటీఆర్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.. బుధవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో పెను దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. నిన్న ఉదయం ద్రవ్యవినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చను మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలంటూ కేటీఆర్ డిమాండ్ చేస్తుండగా.. మధ్యలో రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని మాట్లాడారు. 'ప్రతిపక్ష సభ్యులు కలిసివస్తారనుకున్నాం. కానీ, ప్రతిపక్ష నేత సభకు రారు. కేటీఆర్‌కు సూచన చేస్తున్నా. వెనుక ఉన్న అక్కలు ఇక్కడ ముంచి అక్కడ తేలారు. వాళ్లను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండులో కూర్చోవాల్సిందే' అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఒక్కసారిగా గందరగోళానికి దారితీశాయి. తమను ఉద్దేశించే సీఎం ఈ వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కుర్చీల్లోంచి లేచి నిరసన తెలిపారు. వెల్‌లోకి దూసుకొచ్చి పోడియంను చుట్టుముట్టారు. ఒకానొక సందర్భంలో మాజీ మంత్రి సబిత కంటతడి పెట్టారు. తనను ఎందుకు టార్గెట్ చేశారని ప్రశ్నించారు. 'ఓ అక్కగా కాంగ్రెస్‌లోకి రా తమ్ముడూ అని రేవంత్‌ను ఆహ్వానించానని, కాంగ్రెస్‌లో ఆశాకిరణం అవుతావని, సీఎం అవుతావని ఆశీర్వదించాను' అని సబిత తెలిపారు. దీంతో సీఎం రేవంత్ మళ్లీ కల్పించుకుంటూ.. తనను మోసం చేసిన సబితక్కతో జాగ్రత్తగా ఉండాల్సిందిగా కేటీఆర్‌కు సూచన చేశానని అన్నారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా బీఆర్ఎస్‌పై ఎదురు దాడికి దిగారు. 2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకు మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు' అంటూ భట్టి విమర్శలు గుప్పించారు. సీఎం, డిప్యూటీ సీఎం వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. అయితే సభ్యుల ఆందోళనల మధ్యే ద్రవ్యవినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

# సింగరేణి ఏరియా ఆసుపత్రి ఎదుట రిలే నిరాహార దీక్షలు

**బెల్లంపల్లి ఆగస్టు 1 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఎదుట సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి యాజమాన్యం మొండివైఖరిని నిరసిస్తు గురువారం రిలే నిరాహార దీక్షలో బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సింగరేణి ఏరియా ఆసుపత్రిని పూర్తి స్థాయిలో నడిపించాలని, వైద్యులు, స్పెషలిస్టులు, పారా మెడికల్ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలని డిమాండ్ చేసారు. వారికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య,కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. దశాబ్దాల చరిత్ర ఉన్న బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని యాజమాన్యం మూసివేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆసుపత్రిలో 18మంది డాక్టర్లు ఉండగా ప్రస్తుతం ముగ్గురు డాక్టర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని,స్టాఫ్ నర్సులు,సిబ్బంది లేరని,మెడికల్ స్టోర్ ను కూడా మూసివేయడంతో కార్మికులు,వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. షుగర్,బిపి పేషెంట్లు టాబ్లెట్ల కోసం బిజోన్,గోదావరిఖని ఆసుపత్రులకు వెళ్ళవలసి రావడం చాలా బాధాకరణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బెల్లంపల్లి ఏరియాలో కార్మికులు,రిటైర్డ్ కార్మికులు సుమారు10వేల మంది



వరకు ఉన్నారని,వేలకోట్ల లాభాలలో ఉన్న సింగరేణి బెల్లంపల్లిలో ఆసుపత్రిని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం, స్థానిక జనరల్ మేనేజర్,ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు ఆసుపత్రి విషయంలో చొరవ తీసుకొని ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకురావాలని లేనియెడల విడతల వారీగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి,ఎఐటియుసి,హెచ్ ఎం ఎస్,టి ఎన్ టి యు సి,ఐఎఫ్టియు,ఎఐఎఫ్టియు,ఎస్ జి కె ఎస్,టి ఎస్ యు ఎస్,టి యు సి ఎల్ తదితర తొమ్మిది యూనియన్ల నాయకులు,సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**ఆసుపత్రి పరిరక్షణ దీక్షలకు మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య మద్దతు**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలో పాల్గొన్న వారికి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చినయ్య తమ పార్టీ తరపున పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బెల్లంపల్లి పట్టణ ప్రజలకు సింగరేణి కార్మికులకు అనేక సంవత్సరాలుగా సేవలు అందించిన ఏరియా ఆసుపత్రి మూసివేతకు యాజమాన్యం ప్రయత్నిస్తుండడం సరికాదని, యాజమాన్యం తన అనాలోచిత నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో వైద్యుల సంఖ్యను పెంచడమే కాకుండా పారామెడికల్ సిబ్బందిని కూడా పెంచాలని,అదేవిధంగా వైద్య సేవల కోసం అవసరమైన అన్ని వైద్య పరికరాలు మందులు సమకూర్చాలని ఎట్టి పరిస్థితుల్లో ఆసుపత్రి తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. సింగరేణి ఏరియా ఆసుపత్రి తరలింపు విషయమై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లి మాట్లడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పరిరక్షణ సమితి నాయకులు కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన ఆసుపత్రి పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలు సరి కావు

**-మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు**

**-సుల్తానాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి బొమ్మ దహనం**



**సుల్తానాబాద్, ఆగస్టు 01 (నినాదం న్యూస్):**
మహిళా ఎమ్మెల్యే లు సబితా ఇంద్రారెడ్డి సునీత లక్ష్మారెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి న వ్యాఖ్యలు చేయడం సరి కాదని మాజీ ఎంపీపీ పొన్న మనేని బాలాజీ రావు ఖండించారు. ఈ మే రకు తెలంగాణ ఆడబిడ్డలు బీఆర్ ఎస్ పార్టీ సీ నియర్ మహిళా శాసన సభ్యులు సబితా ఇంద్రా రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి ల పైన ముఖ్యమంత్రి చే సిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా సుల్తానా బాద్ మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు డా బీ ఆ ర్. అంబేద్కర్ చౌరస్తా వద్దముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించు కొని,అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణ పతి, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు,మాజీ ఎంపీటీసీ సూర శ్యామ్,మాజీ మా ర్కెట్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నా యకులు పురం రమణ,దయాకర్,రాజ మల్ల య్య, మొలుగూరి అంజయ్య గౌడ్,గౌడుగుల సతీష్, సాజిద్,ఎండి వహీద్,రఫిక్,కన్నవేణి స తీష్,మల్లికార్జున్ తో పాటు అధిక సంఖ్యలో కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలల్లో నేడు ఉచిత వైద్య శిబిరాలు

**ధర్మారం ఆగస్టు 1 (నినాదం న్యూస్):**
మండలంలో పలు గ్రామాలలో డెంగ్యూ మరియు విష జ్వరాలు ప్రబలుతున్న దృష్ట్యా నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు నేడు కటికనపల్లి కొత్తపల్లి చామనపల్లి మరియు పత్తిపాక గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ సుస్మిత తెలిపారు . ప్రజలు అందరూ తమ తమ గ్రామాలలో ఈ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని అన్నారు.

## అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



**మంథని ఆగస్టు 1 (నినాదం న్యూస్):**
మంథని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి. శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో ఎస్టీ కేటగిరీలో 11, అర్బన్ కేటగిరి 1, పి హెచ్ సి 1, స్పోర్ట్స్ 1 ఖాళీలు ఉన్నాయన్నారు. టి.వెంకటేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆగస్టు 5 న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులు సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరు కావాలన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఊట్ల వరప్రసాద్



**సుల్తానాబాద్, ఆగస్టు 01 (నినాదం న్యూస్):**
ఎస్సీ వర్గీకరణ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ జెడ్పిటిసి ఊట్ల వరప్రసాద్ కృతజ్ఞ తలు తెలిపారు. ఈ మేరకు సుప్రీం కోర్టు లో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చి న సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అసెంబ్లీ ఆవరణ లోని ముఖ్య మంత్రి ఛాంబర్ లో మాజీ మంత్రివర్యులు ఎ చంద్ర శేఖ ర్,గజ్జెల కాంతం,సతీష్ మాదిగ నాయకులు కలి సి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బొమ్మ రెడ్డి పల్లెలో తల్లిపాల వారోత్సవాలు



**ధర్మారం ఆగస్టు 1 (నినాదం న్యూస్):**
బొమ్మ రెడ్డి పల్లె గ్రామంలో ఈరోజు తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ బ్లాండిన పాల్గొని గర్భవతులకు బాలింతలకు కొన్ని సూచనలు ఇచ్చారు. బిడ్డ జన్మించిన తర్వాత గంట వరకు తల్లి కి ఉండే ముర్రుపాలను తప్పనిసరిగా బిడ్డకు పట్టించాలని ఈ మురుపాలు లేత పసుపు రంగులో ఉంటాయని ఇవి కొలెస్ట్రాల్ను కలిగి ఉంటాయని పసిబిడ్డకు రోగ నిరోధక శక్తిని ఎక్కువ ఇ స్తాయని అన్నారు. ఈ కార్య క్రమం లో హెల్త్ సూపర్వైజర్ జయా, ఏ ఎన్ అమ్ , అరుంధతి, అంగన్ వాడి ఉపాధ్యాయులు బుచ్చమ్మ, కవిత, ఆయాలు, ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు బాలింతలు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా ఉంటేనే గుర్తింపు

**-సబ్ రిజిస్టర్ అప్పారావు**



**సుల్తానాబాద్, ఆగస్టు 01 (నినాదం న్యూస్):**
బాధ్యతాయుతంగా ఉంటేనే మంచి గుర్తింపు లభిస్తుందనిసబ్ రిజిస్టర్ అప్పారావు స్పష్టం చే శారు. సుల్తానాబాద్ మండల సబ్ రిజిస్టర్ అ ప్పారావు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా కార్యా లయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహ ణలో బాధ్యతయుతం గా పని చేస్తేనే గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉం డాలని,ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేయవద్దని చెప్పా రు. ఈ కార్య క్రమంలో కార్యాలయ సిబ్బంది తో పాటు కాంగ్రెస్ నాయకుడు తొర్రికొండ ప్రభాకర్, పొన్నం తిరుపతి గౌడ్,కోడూరి సతీష్ తో స్టాంప్ వెల్డర్స్,డాక్యుమెంటరీ రైటర్స్ తదితరులు పా ల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ ఆలయంలో శాకాంబరీ ఉత్సవాలు

**బెల్లంపల్లి ఆగస్టు 1 (నినాదం న్యూస్):**
పూర్వకాలంలో ప్రజలంతా ఆకలికి అలమటిస్తున్న కాలంలో జగన్మాత అమ్మవారు ఉద్భవించి శాకాంబరి అవతారంలో ఆషాఢమాసంలో అన్నిరకాల కూరగాయలతో కూడిన అవతారంలో ప్రజలందరికీ ఆహారాన్ని అందించి ఆశీర్వదించారనే చరిత్ర ఉందని శివ భక్త మార్కండేయ ఆలయ పూజారి అనీల్ స్వామి తెలిపారు. ఆనాటి నుండి భూలోకంపై ఉన్న ప్రజలంతా ఆకలికి అలమటించకుండా సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారనే నానుడి ఉందని ఆయన తెలిపారు. ఆనాటి నుండి ఈ విశేష ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రతి సంవత్సరం శాకాంబరీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం మాసశివరాత్రి విశిష్టతను పురస్కరించుకొని అమ్మవారికి అలంకరించిన అన్ని రకాల ఆహార పదార్థాలను ప్రజలందరికీ అన్నదాన రూపంలో అందజేయనున్నట్లు ఆలయం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పద్మశాలి సేవా సమాజం ట్రస్టు అధ్యక్షులు గుండేటి సతీష్,ప్రధాన కార్యదర్శి చిద్రాల ఉమా ప్రసాద్,కోశాధికారి



మంచికట్ల రాజు, మహిళ అధ్యక్షురాలు సామల శోభారాణి,ప్రధాన కార్యదర్శి తాటికొండ రాజ్యలక్ష్మి,కోశాధికారి మంతెన లత,పద్మశాలి సేవా సమాజం ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటస్వామి,కోశాధికారి చీద్రాల బావనా ఋషి,గౌరవం అధ్యక్షులు కుడికాల పాపయ్య,గుండేటి శంకర్,కుమ్మరికుంట ప్రసాద్,ఆడేపు రమేష్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మికులకు విముక్తి!

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01(నినాదం న్యూస్)**
ఆపరేషన్ ముష్కాన్-10 ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆపరేషన్ ముష్కాన్ టీం సిబ్బంది యొక్క పనితీరును అభినందించారు. జులై నెలలో నిర్వహించిన ఆపరేషన్ ముష్కాన్ -10 కార్యక్రమం ద్వారా జిల్లాలో 61 మంది బాలకార్మికులను రెస్క్యూ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ వివరాలు వెల్లడిస్తూ ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన పిల్లలతో పాటుగా , బాలకార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులు మరియు అక్రమ రవాణా కు గురి అవుతున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఆపరేషన్ ముష్కాన్ -10 ద్వారా జులై 1 రోజు మొదలయి 31 జులై వరకు 61 మంది బాల కార్మికులను విముక్తి చేయడం జరిగిందని, వీరిలో అసిఫాబాద్ డివిజన్ నుంచి 36 మంది,కాగజ్నగర్ డివిజన్ 25 మంది పిల్లలను రిస్క్ చేసినట్టు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ వారీగా లేబర్, ఉమెన్ %డ% చైల్డ్ వెల్ఫేర్,ఎన్ జీ ఓ మరియు పోలీస్ అధికారులతో కలపి 2 టీం లు ఏర్పాటు చేసి జిల్లాలోని వివిధ గ్రామాలలో పర్యటిస్తూ 61



మంది బాల కార్మికులను రిస్క్యూ చేయడం గొప్ప విషయమని తెలియజేశారు. సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రిస్క్యూ చేసిన బాలల యొక్క పునరావాసం మరియు విద్యను కల్పించేలా మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ మహేష్, ఎస్ బి సి ఐ రానా ప్రతాప్, డి సి ఆర్ డి సి ఐ రమేష్, అడ్మిన్ ఆర్ ఐ పెద్దయ్య మరియు ఆపరేషన్ ముష్కాన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**మంచిర్యాల టౌన్ ఆగస్టు 01 (నినాదం న్యూస్):**
మాతృమూర్తి పాల వారోత్సవాలు ఆగస్టు 01 నుండి ఆగస్టు 07 వరకు మంచిర్యాల జిల్లాలో అన్ని అంగన్వాడి కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఇందులో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము సున్నం పట్టి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత సిడిపిఓ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఒక కుటుంబంలో ఆడబిడ్డ ఆరోగ్యంగా ఉంటేనే అ కుటుంబంలో ఎలాంటి లోటు లేకుండా కుటుంబానంతటిని ఎలాంటి అనారోగ్య పరిస్థితులు ఏర్పడకుండా చూసుకుంటుందని అట్లాగే ఒక బిడ్డకు జన్మనిచ్చిన మాతృమూర్తి తన చనుబాలను పుట్టిన శిశువుకి అందించడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఉంటుంది అలాగే మాతృమూర్తికి సైతం రొమ్ము క్యాన్సర్ ఇతరత్రా అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉంటుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి విజయలక్ష్మి బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి వారితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ పరిధిలోని మాతృమూర్తులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు!

**జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 1(నినాదం న్యూస్ ):**
ప్రభుత్వం చేపట్టిన సంపద వనాల ద్వారా మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం పాహడిబండ గ్రామపంచాయతీ పరిధిలో గల వట్టివాగు వద్ద గల సంపద వనాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంపద వనాలలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం అయినందున మొక్కల ఎదుగుదల అధికంగా ఉంటుందని, అధిక మొత్తంలో మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయ ప్రహరీ గోడ పనులను



పరిశీలించారు. పాఠకులకు, విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన మెటీరియల్ ను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ అధికారులకు సూచించారు. ప్రహరీ గోడ పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని గుత్తేదారును ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉప తహసిల్దార్, మండల పంచాయతీ అధికారి, టి. జి. డబ్ల్యూ. ఐ. డి. సి. జె.ఈ. శశిధర్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ కేసులో నిందితుడికి 5 సంవత్సరాల జైలు!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01(నినాదం న్యూస్):**
హిట్ అండ్ రన్ కేసులో నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు 2 వేల రూపాయల జరిమానా వాహన ఓనర్ కి వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూగురువారం రోజున అసిఫాబాద్ జిల్లా సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ గారు తీర్పు ఇచ్చారు. రెబ్బెన సీఐ చిట్టిబాబు గారు తెలిపిన వివరాల ప్రకారం అసిఫాబాద్ జిల్లా రేబ్బెన గ్రామానికి చెందిన వీరభద్రరావు అను వ్యక్తి బెల్లంపల్లి ఓపెన్ కాస్ట్ లో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. వీరభద్ర రావు గారు తేది: 12.07.2019 న విధులు ముగించుకొని రెబ్బనకు వస్తున్న సమయం లో ఉదయం 4 గంటలకు 35 నిమిషాలకు రెబ్బెన ప్రాంతంలో ఒక లారీ ఢీ కొట్టి వెళ్లిపోయినది. వీరభద్ర రావు అక్కడికక్కడే మరణించారు. అట్టి ఢీ కొట్టిన లారీని రెబ్బెన పోలీసులు సమాచారంతో అసిఫాబాద్లో పట్టుకోవడం జరిగింది. వీరభద్ర రావు గారి భార్య సమ్మక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ ఎం. డి.సలీంను విచారించగా నేరం చేసినట్టు ఒప్పుకున్నాడు. నిందితుడిని అరెస్ట్ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా పిపి జగన్మోహన్రావు సాక్షులను విచారించగా నేరం చేసినట్టు రుజువు కావడంతో నిందితుడుకి 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు 2000 రూపాయలు జరిమాన , అదేవిధంగా లారీ ఓనర్ కి 1000 రూపాయలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జ్ గారు తీర్పు ఇవ్వడం జరిగింది. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత అసిఫాబాద్ డీఎస్పీ సదయ్య ,సిఐ , ఎస్సై, ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

## ఘనంగా మాజీ జడ్పీ చైర్మన్ కృష్ణారావు జన్మదిన వేడుకలు



**కాగజ్ నగర్ ఆగస్టు 1 (నినాదం న్యూస్):**
కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో గురువారం జడ్పీ మాజీ చైర్మన్ కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .వినయ్ గార్డెన్లో కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు అనంతరం మేఘ రక్తదాన శిబిరం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు సరికాదు



**బెల్లంపల్లి ఆగస్టు 1 (నినాదం న్యూస్):**
బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో గురువారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేల పట్ల ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తు బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ప్రగల్భాలు పలికి అసెంబ్లీ సాక్షిగా మహిళ ఎమ్మెల్యేల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**మంచిర్యాల టౌన్ ఆగస్టు 01 (నినాదం న్యూస్):**
మంచిర్యాల పట్టణ ప్రాంతంలో మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు ఆధ్వర్యంలో మునుపటి రోజు అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న తరుణంలో తోటి శాసన సభ్యురాలు అయిన సబితఇంద్రారెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంచిర్యాల పురపాలక పరిధిలోగల ఓవర్ బ్రిడ్జి రహదారిపై కూర్చొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నడిపెల్లి దివాకర్ రావు మాజీ శాసనసభ్యులు పార్టీ ముఖ్య నేతలతో అలాగే కార్యకర్తలతో కలిసి బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ఆడపడుచు అయినా మహిళ శాసనసభ్యురాలు ని శాసనసభ సాక్షిగా అవమానించడం బాధాకరమని తెలుపుతూ, ముఖ్యమంత్రి వెంటనే ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని అలాగే శాసనసభలో మిగతా మహిళా శాసనసభ్యులకు ఆడపడుచులకు వారితో పాటుగా తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలందరికీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ బదిలీ



**మంచిర్యాల టౌన్ ఆగస్టు 01 (నినాదం న్యూస్ ):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ బదిలీల్లో భాగంగా స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఐఏఎస్. స్టాంపుల రిజిస్ట్రేషన్ల శాఖ పరిధిలో భారీ ఎత్తున గ్రేడ్1,గ్రేడ్ 2 అధికారుల బదిలీ జరిగింది. ముఖ్యంగా మంచిర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహించాల్సిన సబ్ రిజిస్టర్ రాము లీవులు పెడుతూ ఉన్న క్రమంలో డిప్యూటేషన్ పై లక్షట్ పేట కార్యాలయంలో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహించవలసిన బాలకిషన్, డిప్యూటేషన్ పై మంచిర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొన్ని రోజుల్లో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహించి వివిధ కారణాలతో లీవ్ పెట్టి వెళ్లారని తెలిసింది. ఈ విషయాలన్నీ గమనిస్తున్న రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ కమిషనర్ బదిలీల్లో భాగంగా మంథని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న బి.ప్రియాంకను మంచిర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయానికి బదిలీ చేసారు.

# ప్రభుత్వ కార్యాలయాలు తెరవకముందే... ఫీల్డ్‌లో కలెక్టర్..

- ఆకస్మిక తనిఖీలతో హడలెత్తిస్తున్న కలెక్టర్
- నడిగూడెం మండల కేంద్రంలో రెండు గంటల పాటు పర్యటన
- సంపద వనాల నిర్వహణ, విద్యార్థుల హాజరు శాతంపై అసహనం
- కస్తూర్బా అపరిశుభ్రమైన పరిసరాలను చూసి అసహనం
- కలెక్టర్ రాకతో అధికారులు ఉరుకులు పరుగులు



**కోదాడ,ఆగస్టు 1 (నినాదం న్యూస్):** వరుస తనిఖీలు ,పర్యటనలతో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తన పవర్ చూపిస్తున్నాడు. ప్రతి రోజు ఏ మండలానికి ఏ సమయంలో వస్తారో కనీసం సంబంధిత అధికారులకు కూడా సమాచారం ఇవ్వకుండా నేరుగా కలెక్టర్ వస్తున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా మండలాలలో ఉన్న సమస్యలను నేరుగా ఆయన స్వయంగా పరిశీలిస్తున్నారు. గురువారం సైతం కలెక్టర్ నడిగూడెం మండల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు తెరచుకోవడానికి ముందే మండల కేంద్రానికి వచ్చిన ఆయన సామాజిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాల, రైతు వేదిక, తహసీల్దార్ కార్యాలయంతో పాటు సంపద వనాలను తనిఖీ చేశారు. ఉదయం 9:45 గంటలకే మండలానికి వచ్చిన ఆయన రెండు గంటల పాటు పలు కార్యాలయాలకు తిరుగుతూ అధికారులను హడలెత్తించారు. ముందుగా ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని వైద్యశాలలో సిబ్బంది పనితీరును పరిశీలించారు. అందుబాటులో వున్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అప్పుడే డ్యూటీ వస్తున్న డాక్టర్ ను గమనించిన కలెక్టర్ సమయ పాలన పాటించాలని హెచ్చరించారు. అక్కడ నుంచి నుంచి నేరుగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థుల హాజరు నమోదు శాతాన్ని చూసి పాఠశాల మొత్తానికి 60 మంది విద్యార్థులు, పదవ తరగతిలో కేవలం నలుగురు మాత్రమే వుండటంతో అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు హాజరు పట్టికను పరిశీలించిన ఆయన ప్రధానోపాధ్యాయుడిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సమీపంలోని పురుగు మందుల (ఫెర్టిలైజర్స్) దుకాణాన్ని తనిఖీ చేసి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు కొనుగోలు జరిపిన రైతులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని, ధరల పట్టిన ను నిర్వహించాలన్నారు. షాపులోని పలు రికార్డు లను పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆఫీస్ లోని పలు రికార్డు లను తనిఖీ చేశారు. పెండింగ్ దరఖాస్తు లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ధరణిలోని సమస్యలపై పలు సూచనలు చేశారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ వెనుక గల కస్తూర్బా గాంధీ పాఠశాల ను సందర్శించిన ఆయన పరిసరాలు అపరిశుభ్రంగా వుండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలు, కూరగాయలను పరిశీలించారు. అనంతరం తరగతిలోకి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సరిపడా సిబ్బంది లేరని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం పక్కన వున్న రైతు వేదిక లోకి వెళ్లి రుణమాఫీ వివరాలను అధికారులను అడిగారు. అక్కడే వున్న కొందరు రైతులు తమకు రుణమాఫీ జరగలేదని కలెక్టర్ కు చెప్పడంతో బ్యాంక్ వివరాలను తెలుసుకున్న ఆయన పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు రూ. 1.50 లక్షల లోపు రుణాలు మాత్రమే మాఫీ జరిగిందని తెలిపారు. అందులో సాంకేతిక సమస్య మూలంగా కొందరి రైతుల రుణమాఫీ నిధులు ఆయా బ్యాంక్ ఖాతాలలో జమ కాలేదని, త్వరలో సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. అక్కడనుండి బయలుదేరిన ఆయన సాగర్ ఎడమ కాలువ కట్టపై ఏర్పాటు చేసిన సంపద వనాన్ని సందర్శించి మొక్కలు ఎండిపోవడాన్ని చూసి అధికారులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండిన మొక్క ప్రాంతంలో కట్టె పుల్ల వుండటాన్ని గమనించిన ఆయన సంపద వనాల నిర్వహణ సరిగా లేదని, మొక్కలకు నిరంతరం నీరు అందించడం లేదని ఉపాధి సిబ్బంది పై అసహనం వ్యక్తం చేశారు. ఎండిన మొక్కల స్థానంలో తిరిగి కొత్త మొక్కలను నాటాలని ఆదేశించారు. పనితీరు మార్చుకొని యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఇమామ్, ఎంపీఓ దుర్గా ప్రసాద్, డీటీ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## జీవితాన్ని నాశనం చేసేది డ్రగ్

డ్రగ్స్‌తో జీవితాలు చిన్న విన్నం - జమ్మికుంట రూరల్ సీఐ కిశోర్



**జమ్మికుంట, ఆగస్టు 1(నినాదం న్యూస్):** జీవితాన్ని నాశనం చేసేది డ్రగ్ అని, యువత ఆ చెడు వ్యసనానికి దూరంగా ఉండాలని జమ్మికుంట రూరల్ సీఐ కోరె కిశోర్ సూచించారు. వీణవంక మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో గురువారం ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. సీఐ కిషోర్ మాట్లాడుతూ 18 నుంచి 25 ఏండ్లున్న యువకులు ఎక్కువగా గంజాయి తీసుకుంటూ పట్టుబడుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యసనానికి అలవాటు పడడం వల్ల ఒక మనిషి ప్రవర్తన మూడు నెలల్లో మారిపోతుందని వివరించారు. దాని ద్వారా అతని చుట్టు పక్కల ఉండే తోటి మిత్రులు, గ్రామ ప్రజలతో అసభ్యంగా ప్రవర్తిస్తారని చెప్పారు. లేనిపోని విషయంలో తలదూర్చడం ప్రతి విషయంలో గొడవలకు వెళ్లడం లాంటివి చేస్తుంటారని తెలిపారు. వీరు రాత్రి 9 నుండి 11 గంటల వరకు తిరుగుంటారని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో వీరిపై ప్రత్యేక నిఘా పెట్టనున్నట్టు వెల్లడించారు. వీరిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి వ్యక్తులు మీకు ఎక్కడైనా అనుమానస్పదంగా కనిపిస్తే నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ టార్గెట్ సాధన దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తోట తిరుపతి, కళాశాల యజమాన్యం, విద్యార్థినీ విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం

రోడ్డు పక్కకు దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు - ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు



**కారేపల్లి, ఆగస్టు 01 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని రావోజి తండా గ్రామ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసి బస్సు మూలమలుపు వద్ద, ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను తప్పించబోయి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొట్టింది. లేకుంటే బోల్తా పడి ఉండేదని స్థానికులు చెప్పారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు..

## స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం కావాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా, ప్రతినిధి అగష్టు 1(నినాదం):** గురువారం స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై ఉన్నతా ధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆగస్టు 5వ తేదీ నుండి 9 వ తేదీ వరకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేపట్టే వివిధ అంశాలపై ముఖ్య కార్యదర్శి కలెక్టర్లకు వివరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం పై అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో ఐదు రోజులపాటు వివిధ అంశాలను రోజువారిగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘా లతో సమావేశాలు నిర్వహించి అందరిని భాగస్వాములను చేసి కార్యక్ర మాన్ని విజయవంతంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థ లు, పాఠశాలలు, అంగన్వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్ లో పారిశుద్ధ పనులను చేపట్టిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటిస్తూ మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అధికా రులు కృషి చేయాలి అన్నారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ తగిన సంఖ్యలో వేసినట్లయితే దోమల వృద్ధిని నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం పై విద్యార్థులకు వ్యాసరచన, పద్య గేయాలు పోటీలు నిర్వహించి మొదటి, రెండవ బహుమతులను ఇచ్చి ప్రోత్సహించాలని కలెక్టర్ డిఇఓకు సూచించారు. వ్యక్తిగత మరు గుదొడ్ల నిర్మాణాలు చేపట్టుకునేందుకు ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వన మహోత్సవం కింద గ్రామ పంచాయతీలు, పట్టణ ప్రాంతాలలో పెద్ద మొత్తంలో మొక్కలు నాటేం దుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున ఫలాలు ఇచ్చే మొక్కలు, మునగ , కరివేపాకు, మామిడి, ఉసిరి, దాని మ్మ తదితర ఇంటి అవసరాలకు ఉపయోగపడే మొక్కలను అందిం చాలని కలెక్టర్ తెలిపారు. కుక్కల బెడద ఉన్న ప్రాంతాలను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలకై చర్యలు చేపట్టలన్నారు, వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుదీర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, పశు సంవర్ధక శాఖ అధికారి పూర్ణ చంద్ర రావు, ఆర్ అండ్ బి ఇంచార్జ్ ఇఇ శ్రీధర్ రెడ్డి, మెప్మా పిడి రవికుమార్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన డిప్యూటీ జనరల్ మేనేజర్



**హైదరాబాద్:** నూతనంగా సికింద్రాబాద్‌లోని తార్నాక డివిజన్ జలమండలి విభాగానికి నూతనంగా డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన కుమారి నాజరీన్ గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మరియు కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిను తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి పని తీరుతో డివిజన్‌లో మరింత అభివృధి ఉండా లని అలాగే ప్రజలకు ఎలపుడు అందుబాటులో ఉండాలని తెలిపారు.

నినాదం సినిమా



## వచ్చే నెల పట్టాలకెక్కనున్న ఎన్టీఆర్ సినిమా

స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హీరో ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్నట్లు ప్రకటించి చాలా నెలలు అవుతోంది. అప్పటినుంచి దీనిపై ఎలాంటి అప్‌డేట్ లేకపో వడంతో అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీ షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు టాక్ వినిపిస్తోంది. మొదటి షెడ్యూల్ ఎన్టీఆర్ లేకుండానే ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం ఎన్టీఆర్ 'దేవర' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇది పూర్తికాగానే ప్రశాంత్‌నీల్ ప్రాజెక్ట్‌లో ఆయన జాయిన్ కానున్నారని తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానున్నట్లు టాక్ వినిపిస్తోంది.కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'దేవర' సినిమా నుంచి రెండోపాట త్వరలోనే విడుదల కానుంది. ఈనేపథ్యంలో నిర్మాత నాగవంశీ పెట్టిన పోస్ట్ ఎన్టీఆర్ అభిమానుల్లో జోష్ పెచ్చింది. 'అరవింద సమేత'లో ఎన్టీఆర్ పోస్టర్‌ను షేర్ చేసిన నాగవంశీ.. 'ఎన్టీఆర్‌ను ఇలా క్యూట్‌గా చూసి ఆరు సంవత్సరాలు అయింది. మళ్లీ ఇలా నవ్వుతూ రొమాన్స్ చేయడం చూస్తారు ఈసారి. మనకి అది సరిపోతుంది కదా' అని రాసుకొచ్చారు. దీంతో 'దేవర' నుంచి రొమాంటిక్ సాంగ్ రానుందేమోనని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. సముద్రతీర ప్రాంతం నేపథ్యంలో రెండు భాగాలుగా 'దేవర' తెరకెక్కుతోంది. తొలి భాగం సెప్టెంబరు 27న విడుదల కానుంది. జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇందులో ఆమె లుక్‌ను విడుదల చేయగా.. దానికి మంచి స్పందన వచ్చింది. ఇందులో ప్రతినాయకుడి పాత్రలో సైఫ్ అలీఖాన్, కీలక పాత్రలో శ్రీకాంత్ కనిపించనున్నారు.



## ప్రతిభ నిరూపించుకునే పాత్ర అది : మేఘా ఆకాశ్

విజయ్ ఆంటోనీ హీరోగా విజయ్ మిల్టన్ దర్శకత్వం వహించిన 'మళై పిడిక్కాద మనిదన్' (తెలుగులో తుఫాన్) చిత్రంలో తన పాత్ర అద్భుతంగా ఉంటుందని, ఇది తన సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందని ఆ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన మేఘా ఆకాష్ అభిప్రాయ పడింది. ఈ సినిమాలో తన పాత్ర గురించి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'సాధారణంగా విజయ్ మిల్టన్ రూపొందించే సినిమాల్లో హీరోయిన్ పాత్ర ఎంతో బలంగా ఉంటుంది. ఈ సినిమాకు నన్ను సంప్రదించకముందే, స్టోరీ వినకముందే నా మనసులో ఒక బలమైన ముద్ర పడింది. ఖచ్చితంగా ఈ సినిమాల్లో నా పాత్ర బాగా ఉంటుందని ఊహించాను. నేను అనుకున్నట్టుగానే సినిమాలో మంచి పాత్ర లభించింది. ప్రతిభ నిరూపించుకునేందుకు ఓ మంచి అవకాశంగా భావిస్తున్నాను. ఈ సినిమా షూటింగ్ మొత్తం మరిచిపోలేని ఎన్నో అనుభూతులు మిగిలాయి. ఈ మంచి అవకాశాన్ని ఇచ్చిన చిత్ర బృందానికి ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

## 35 - చిన్న కథ కాదు గ్లింప్స్ రిలీజ్

నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్ '35 -చిన్న కథ కాదు'. రానా దగ్గుబాటి సమర్పణలో సృజన్ యరబోలు, సిద్దార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని దర్శకుడు. తాజాగా ఈ సినిమా నుంచి మొండి గురువు ఓ. చాణక్య వర్మకి సంబంధించిన 35 సెకెన్ల గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాలో నటుడు ప్రియదర్శి ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు. గణిత ఉపాధ్యాయుడి పాత్రలో దర్శి కనిపిస్తున్న వీడియో ఆకట్టుకుంటోంది. ఆయన మొండితనం, క్రమ శిక్షణలో చూపెట్టే నేర్పరితనం ఈ గ్లింప్స్‌లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. తిరుపతి నేపథ్యంలో జరిగే ఈ కథలో నివేదా థామస్ తల్లి పాత్ర పోషించారు. పరీక్షల్లో కనీసం పాస్ మార్కులు రానందుకు తండ్రి మందలించగా..కొడుకు అలిగి ఇంటి నుంచి వెళ్లిపోవడం.. అతడి కోసం తల్లి ఆరాటపడడం తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది. ఇదివరకే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్ ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా చేసింది. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఆగస్ట్ 15న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది.




## సీతకు ప్రముఖుల బర్త్‌డే విషెస్



సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైంది మృణాల్ ఠాకూర్. ఈ చిత్రంతో ఇతర భాషల్లోనూ మంచి గుర్తింపును అందుకుంది. హను రాఘవపూడి తెరకెక్కించిన ఈ మూవీలో మృణాల్ తనలోని హావాభావాలకు తిరుగేలేదు. తనలోని అందానికి కొదువు లేదు. ఇక నటనలో నిజాయితీకి తగ్గేదేలేదు.ఇది మృణాల్ ఏర్పరుచుకున్న సిగ్నేచర్. ఆగస్ట్ 1న తన పుట్టిన రోజున సందర్భంగా పలు సినీ ప్రముఖుల నుండి విషెష్ అందుతున్నాయి. ఈ అమ్మడు తెలుగులో ఎన్ని సినిమాల్లో నటించిన సీతా రామం తర్వాతే ఏదైనా అనేలా సినీ అభిమానుల్లో ఓ మార్క్ క్రియేట్ చేసింది. ఎంతలా అంటే ఈ సినిమాలో దుల్కర్ చెప్పే డైలాగ్ ఉంటుంది చూశారా..' కురుక్షేత్రంలో రావణ సంహారం..యుద్ధపు వెలుగులో సీతా స్వయంవరం అంటూ పలికిన డైలాగ్స్..ఎంతో అర్ధాన్ని తెలియాజేశాయి. ఈ మూవీలో లెటర్స్ తో.. సీత, రాముడి డైలాగ్స్ మెస్మరైజ్ చేస్తూ..ఒక్కసారిగా క్లైమాక్స్ తో అందరికి కళ్ళలో కంటనీరు వచ్చేలా దుల్కర్, మృణాల్ నటించారు .దీంతో మృణాల్ టాలీవుడ్ లో మంచి గుర్తింపు పొందారు. ఇక ఈ మూవీలో లెఫ్టినెంట్ రామ్‌గా దుల్కర్ నటించగా.. సీతగా, నూర్జహాన్ గా మృణాళ్ సహజన నటనను కనబరిచింది. ఈ మూవీని థియేటర్లో చూసిన ఆడియన్స్ ప్రతి ఒక్కరిని కదిలించింది. సీతగా తాను నటించిన పాత్ర అందరి గుండెలను హత్తుకుంది. అందుకే సీతగా నటించిన మృణాల్ స్థానం తెలుగు ఆడియన్స్ మనసుల్లో ఎప్పటికీ పదిలం. ఇక మృణాల్ ఠాకూర్ సినిమాల విషయానికి వస్తే..స్టార్ హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకున్న ఆమె ప్రస్తుతం దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ వరుస చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నారు. ది ఫ్యామిలీ స్టార్ తరువాత కల్కి లో ఓ చిన్న పాత్రలో కనిపించింది. ఆ మధ్య చిరంజీవి హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ విశ్వంభరలో నటించనుంది అనే వార్తలు వచ్చాయి కానీ, ఆ విషయం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. మహారాష్ట్రకు చెందిన మృణాల్..కెరీర్ స్టార్టింగ్ లో టెలివిజన్ నటిగా ఎంట్రీ ఇచ్చారు. యాక్ట్ చేసి గుర్తింపు పొందింది.



## అభిమానుల కోరిక.. సెల్ఫీ ఇచ్చిన మహేశ్ బాబు

మహేష్ బాబు...ఈ పేరు వెనుకాల ఓ వైవిధ్యమైన నటుడితో పాటు..ఓ సామజిక సేవకుడు ఉన్నాడు. ఎంతో మంది చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్స్ చేపిస్తూ ఎంతో మందికి దేవుడయ్యాడు. దీంతో మహేష్ కు సినీ ప్రేక్షకులతో పాటు సమాజంలో కూడా చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ఈ నేపథ్యంలో మహేష్ బాబు ఓ స్టూడియోకి వెళ్లగా అక్కడ పలువురు అభిమానులు ప్రిన్స్ తో సెల్ఫీల దిగడం కోసం ఎగబడ్డారు. పలువురికి మహేష్ సెల్ఫీలు ఇస్తూ వచ్చాడు. ఈ క్రమంలో ఓ పోలీస్ కూడా దగ్గరికి వచ్చి సెల్ఫీ కోరగా..వెంటనే మహేష్ బాబు ఆయనకు సెల్ఫీ ఇచ్చాడు. ఇంకొంత మంది దూరం నుంచే ఫొటోస్ తీసుకోవడానికి ప్రయత్నించారు. దీంతో మహేష్ బాబు లేటెస్ట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ సంక్రాంతికి 'గుంటూరు కారం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చిన మహేష్ బాబు.. తన తర్వాతి సినిమా రాజమౌళి డైరెక్షన్‌లో చేయనున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఎప్పుడెప్పుడు షూటింగ్ మొదలవుతుందా అని ఎదురు చూస్తున్నారు మహేష్ ఫ్యాన్స్. ఈలోపు ఆయన కొత్త లుక్‌తో అభిమానులను ఖుషీ చేశాడు.ఈ సినిమా కోసం మహేష్ సరికొత్తగా మేకోవర్ అవుతున్నట్టు తెలుస్తోంది. లాంగ్ హెయిర్‌తో కనిపిస్తున్న మహేష్.. మీసాలు పెంచి, లైట్ గడ్డంతో ఫిట్‌గా ఉన్నాడు. ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఆగస్టు 9 మహేష్ పుట్టినరోజున ఈ చిత్ర విశేషాలను తెలియజేసేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నారట. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందించాలని, అన్ని అనుకున్నట్టు జరి గితే ఫస్ట్ పార్ట్‌ను 2026 లో రిలీజ్ చేయాలనుకుంటున్నారట. ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741